JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 308 27 శనివారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# జలకల తప్పిన మానేరు డ్యా మ్



జనసైన్యం సిటి

కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ లో నీళ్లు లేక ప్రాజెక్టు డెడ్ స్టోరేజ్ కి చేరుకుంది. ప్రాజెక్టుపై ఆధారపడ్డ రైతాంగం . తాగునీటి కోసం కరీంనగర్ డ్యాం పై ఆధారపడి ప్రజలు నీటి కోసం ఆందోళన చెందుతుంది. రాబోయే రోజుల్లో వర్షాలు లేకపోతే మానేరు డ్యామ్ ను నీటితో నింపకపోతే కరీంనగర్ ప్రజలు నీరు లేక ఇబ్బందులు పడే అవకాశం ఉన్నది ఇప్పటికే కరీంనగర్లో బోర్లు బావులు పూర్తిగా ఎండిపోయి కరువు తో నీటి కోసం అల్లాడుతున్నారు . వర్షాలు లేక మానేరు డ్యాంలో నీళ్లు లేక విలవిల పోయిం.ది కానీ కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా లిట్టుతో నింపే అవకాశం ఉన్న అధికారుల వైఫల్యంతో మానేరు డ్యాము నీరు లేక వెలవెలబోతుంది.

# ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ

జనసైన్యం సిటి

ప్రజలు ఆశీర్వదించి ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పేదలకు అందుబాటులో వైద్యాన్ని తీసుకురావడానికి అనేక చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారితో పాటు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చోరవతో జగిత్యాల జిల్లాలో సర్కారు వైద్యాన్ని అన్ని వర్గాల ప్రజలకు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజ్ నిర్మాణంతో పాటు 450 పడకల ఆసుపత్రి నిర్మాణం చేస్తున్నామని మంత్రి తెలిపారు. జగిత్యాలలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తూ జగిత్యాల జిల్లా కేంద్రాన్ని మెడికల్ హబ్ గా మార్చడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. బీర్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లతో పాటు సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు అడగకుండా నే ప్రమాద బీమా కల్పించిందని రాష్ట్రంలోని ఏఎన్ఎంలు ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మారు మూల మండలమైన బీర్ పూర్ అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి తెలిపారు అంతకు ముందు బీర్ పూర్ లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ మారుమూల మండలాల అభివృద్ధి కోరకు ప్రత్యేక నిధులు సాధించి మారుమూల మండలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రాన్ని వైద్య సేవలకు నిలయంగా మార్చడానికి చేస్తున్న కృషికి మంత్రి అడ్లూరి తో పాటు ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం లభిస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు అందిస్తామని రానున్న రోజుల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వివరించారు.

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఏడాదిలోని బీర్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు పూర్తి చేశామని అన్నారు. పూర్తిస్థాయిలో వైద్య సేవలను బీర్పూర్ లో అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హరీష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శారద, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..





నరేష్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



కొత్త ప్రకాశ్ కు జన్మ దిన శుభాకాంక్షలు.



వడ్డె సురేష్ కు జన్మదిన శుభాకాంక్షలు


# పకడ్బందీ ఓటర్ల జాబితాను తయారు చేయడమే సర్ ముఖ్య ఉద్దేశ్యం



**జనసైన్యం సిటి**

ఓటరు జాబితాను ప్రక్షాళన చేసి...పకడ్బందీ ఓటర్ల జాబితాను తయారు చేయడమే "ఎస్ ఐ ఆర్" సర్" ముఖ్య ఉద్దేశమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో శుక్రవారం ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... బోగస్ ఓట్లను తొలగించి... అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. చాలా మంది ఎస్ఐఆర్ ఎందుకు చేపడుతున్నారని సందేహం వ్యక్తం చేస్తున్నారని...దానికి చాలా కారణాలు ముడిపడి ఉన్నాయని తెలిపారు. చాలా మంది ప్రజలు ఒక ప్రాంతం నుండి ఇంకో ప్రాంతానికి వలస వెల్లడం జరుగుతుందని... ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్బనైజేషన్ పెరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల కంటే ప్రజలు పట్టణ ప్రాంతాల్లో నివసించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల ప్రజలు కరీంనగర్ పట్టణంలో నివసించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కొక్కరికి రెండు చోట్ల ఓటు కలిగి ఉండటం, ...చాలా కాలంగా చనిపోయిన వ్యక్తుల యొక్క ఓటు అలాగే ఉండటం, ఓటర్ రిజిస్ట్రేషన్లు అధికంగా చేసుకోవడం, అర్హత లేని ఓటర్లను జాబితాలో ఉండటం లాంటి పలు కారణాల రిత్యా ఎస్ఐఆర్ ప్రక్రియ చాలా అవసరమని తెలిపారు. ఇలాంటి బోగస్ ఓట్లను సరిదిద్దడానికి...ఓటర్ జాబితాను శుద్ధి చేయడానికే ప్రభుత్వం " సర్" ఇంటింటి సర్వేను చేపట్టిందని తెలిపారు. భారతీయ పౌరుడైన ప్రతి వ్యక్తి ఓటు హక్కును పొందాలని... దేశ పౌరుడు కాని వ్యక్తి జాబితాలో ఉండే అర్హత లేదని అది చట్టరిత్యా నేరం అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండాలని... ప్రతి యువతి యువకులు ఓటు హక్కును తప్పక ఎన్ రోల్ చేసుకోవాలని పిలుపు నిచ్చారు. తప్పుల తడక లేకుండా...ఒక శుద్ధీ చేయబడిన ఓటర్ల జాబితా రూపొందించాలనే గొప్ప లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుంటే...దీనికి పలు రాజకీయ పార్టీలు చాలా కారణాలు చూపిస్తుండటం శోచనీయం అన్నారు. రాజకీయ పార్టీల నాయకులు ఎస్ఐఆర్ ప్రక్రియ పై చాలా విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో దాదాపు 80 లక్షల ఓట్ల తొలగించారని తప్పుడు వాఖ్యాలు చేస్తూ....ప్రజలను తప్పుదోవ పట్టిస్తునారు... కానీ అందులో 63 శాతం అర్హత లేని హిందువుల ఓట్లు తొలగించబడ్డాయని...కేవలం 34 శాతం మాత్రమే ముస్లిం మైనారిటీ ఓట్లు తొలగించబడ్డాయని స్పష్టం చేశారు. ఇలాంటి విషయాల పై ఏ రాజకీయ పార్టీ మాట్లాడదని... ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్నాయని మండి పడ్డారు. పశ్చిమ బెంగాల్ లో దాదాపు 27 శాతం ముస్లిం మైనారిటీ జనాభా ఉందని వెల్లడించారు. పలు జిల్లాలో 66 శాతం ముస్లిం జనాభా అధికంగా ఉందని వెల్లడించారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు ఆటంకం కలిగించి... ప్రజలను తప్పుదోవ పట్టించడమే ప్రయత్నంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు వాఖ్యలు చేస్తున్నారని మండి పడ్డారు. మాల్దాల్ 51.7 శాతం మైనారిటీ జనభా ఉంటే 12 సీట్లలో 7 స్థానాలు బీజేపీ గెలిచిందన్నారు. అంతే కాకుండా దినాస్ పూర్ 50 శాతం ఓట్లు ఉంటే 9 సీట్లలో 5 బీజేపి గెలిచిందన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రజల అభిమానం,మద్దతు తో తెలుస్తుంది తప్పా.... ఎస్ ఐఅర్ ప్రక్రియ వల్ల కాదని వెల్లడించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు తప్పడు ఆరోపణలు చేస్తూ... ఎస్ఐఆర్ ప్రక్రియ పై ప్రజలకు అనవసరపు ఆంధోళన కలిగిస్తున్నారని మండి పడ్డారు. కేరళా ప్రజల్లో చైతన్యం అవగాహన ఉండటం ద్వారా చాలా తక్కువ ఓట్లు మాత్రమే తొలగించబడ్డాయని... కేరళ ఓటర్ జాబితా సక్రమంగా ఉందని వెల్లడించారు. కేరళా, తమిళనాడు రాష్టం ఎస్ఐఆర్ ప్రక్రియ అనంతరమే ఎన్నికలు జరిగాయని... మరి అక్కడ భారతీయ జనతా పార్టీ ఎందుకు గెలవలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం మైనారిటీ ఓట్ల కోసం ప్రయత్నం చేస్తూ... మెజారిటీ ఓట్లు ఉన్న ప్రజలను అవమాన పరుస్తున్నారని మండి పడ్డారు. ఎక్కడ కూడ ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఎవ్వరికి అన్యాయం జరగలేదని... అన్ని వర్గాలకు సమన్యాయం తక్కిందని అన్నారు. ఆనాడు 1993,2002-2004 మద్య సర్ ప్రక్రియ జరిగిందని... మల్లీ ఇప్పుడు జరుగుతుందని వెల్లడించారు. సర్ ప్రక్రియ మొదటి సారి జరగడం లేదని... గతంలో కూడ ఎస్ఐఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఇవన్ని విషయాలను చెప్పకుండ... ఎస్ఐఆర్ ప్రక్రియ ను అడ్డుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. కరీంనగర్ నగరపాలక సంస్థ లో ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో ఒక వార్డుకు సంబంధించిన ఓటర్ జాబితా ఒక భాగం లిస్టులో 17 మంది మరణించిన వారి ఓట్లు ఉన్నాయని వెల్లడించారు. 54 ఓట్లు ఉన్న ఒక భాగం జాబితాలో 17 ఓట్లు చనిపోయిన వ్యక్తులై ఉండటం భావ్యమా అని ప్రశ్నించారు. ఇలాంటి తప్పుల తడక ఓటర్ జాబితా ఉంటే ఓటింగ్ శాతం ఎలా పెరుగుతుందని ప్రతి పక్షాలు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాను సరిదిద్దనంత వరకు ఓటింగ్ శాతం పెరగదని... సరైన ఓటర్ జాబితా ఉండటమే భావ్యం అన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడమనేది రాజ్యంగం కల్పించిన ప్రాథమిక హక్కు అన్నారు. ఆ హక్కును కాల రాసే హక్కు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏ ఇతర పార్టీలకు లేదని ధ్వజ మెత్తారు. బీజేపీ పై కడుపు మంటతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు తప్పా... ఎక్కడ పసలేదని నిప్పులు చెరిగారు. తెలంగాణ రాష్టం లో దాదాపుగా 3 కోట్ల 39 లక్షల 20 వేల 705 ఓటర్లలో రాష్ట్రం మొత్తం 15 శాతం పైగా మైనారిటీ ఓటర్లు ఉన్నారని... కేవలం హైదరాబాద్ లో మాత్రం 45 శాతం మైనారిటీ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎక్కడ కూడ మైనారిటీ ఓటు తీసే ఆలోచన గాని అవకాశం లేదని మైనారిటీ ప్రజలు ఆంధోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. చనిపోయిన ఓట్లు, వలస వెల్లిన ఓట్లను జాబితా నుండి తొలగించడం తప్పా...? అని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్ జాబితాను సరిదిద్దటం చాలా సులువు అని... పట్టణ ప్రాంతాల్లో కొద్ది ఇబ్బంది కరమైన కాబట్టి దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం " సర్" ప్రక్రియను చేస్తుందని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ లో అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు కలిగిఉంటుందని.... కేవలం బోగస్ ఓట్లు మాత్రమే తొలగించబడుతాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పార్టీ ఆద్వర్యంలో చేయడం లేదని.... అధికార యంత్రాంగం చేస్తుందని అన్నారు. అర్హులైన ఓటు హక్కును తొలగించే అధికారం ఏ అధికారికి లేదని తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని... ఎస్ఐఆర్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. చట్టబద్దంగా ఉన్న ప్రతి ఓటు జాబితాలో ఉంటుందని... అర్హత లేని ఓట్లు మాత్రమే తొలగించబడుతాయని వెల్లడించారు. మైనారిటీ ప్రజలు ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ పై ఎలాంటి ఆంధోళన చెందవద్దని సూచించారు. అధికారులు ప్రతి ఓటర్ దగ్గరకు వచ్చి ఎన్యూమరేషన్ దరఖాస్తులు అందజేస్తారని... దాన్ని చక్కగ పూరించి అదే అదికారికి తిరిగి అందిస్తే ఎవరి ఓటు ఎక్కడికి పోదని వెల్లడించారు. ఫాంల పంపిణీ చేసి, స్వీకరించి, ఒటర్ జాబితాను తయారు చేసేది ప్రచురించేది ప్రభుత్వ అధికారులని ఇందులో ఏ పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. పలు రాజకీయ పార్టీల నాయకులు ఎస్ఐఆర్ పై చేస్తున్న చౌక బారు మాటలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. అవకతవకలను సరిదిద్ది... సక్రమైన ఓటరు జాబితాతో ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలనే గొప్ప లక్ష్యంతోనే " సర్" ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్ ప్రక్రియకు ప్రజలు సహకరించి... శుద్ధమైన ఓటర్ల జాబితా తయారీకి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పై ఎవరు ఎలాంటి ఆంధోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ మీడియా సమావేశంలో బీజేపి కార్పొరేటర్లు బండారి వేణు, కేపిపి చంద్ర, పొన్నం లక్ష్మీ మొండయ్య, తోట అనిల్, కర్రె అనిల్, బీజేపి నాయకులు పండగ నాగరజు, రెడ్డివేణి రాజు, చిగురు రవీంధర్, నాగరాజు గురు స్వామి, వాడే వెంకట్ రెడ్డి, అనిల్, రమేష్ గౌడ్ ,రాజ్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు అవగాహన కల్పించిన యాదగిరి సునీల్ రావు




కరీంనగర్ నగరంలోని 42వ డివిజన్ లో బూత్ లెవల్ అధికారులతో (BLO) కలిసి ఇంటింటికీ జరుగుతున్న ఓటరు జాబితా సవరణ (SIR) ప్రక్రియను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లకు పంపిణీ చేస్తున్న ఫారాల పట్ల, మరియు SIR ప్రక్రియ జరిగే విధానం పట్ల యాదగిరి సునీల్ రావు ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటర్లందరూ ఈ క్రింది విషయాలను గమనించి అధికారులకు సహకరించాలని కోరడమైనది. అధికారులు ఇంటింటికీ వచ్చి అందించే పంపిణీ ఫారాలను ఓటర్లు స్వీకరించాలి. బూత్ లెవల్ అధికారులు (BLO) ఇచ్చిన ఫారాలను వివరాలతో సరిగ్గా నింపి, తిరిగి ఆ అధికారులకే సమర్పించాలి. ఫారాలను తిరిగి ఇచ్చేటప్పుడు ఓటర్లు తప్పనిసరిగా తమ కొత్త ఫోటోను జత చేసి ఇవ్వాలి. ఈ విధంగా ఫారాలు నింపి కొత్త ఫోటోను జత చేయడం ద్వారా, ఓటర్లందరి తాజా ఫోటోలతో కూడిన సమగ్రమైన, మెరుగైన ఓటరు జాబితా తయారయ్యే అవకాశం ఉంటుంది. ఇంటింటికీ వస్తున్న బూత్ లెవల్ అధికారులకు ఓటర్లందరూ తమ వంతు సహకారం అందించి, ఈ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని యాదగిరి సునీల్ రావు గారు తెలపడం జరిగింది.

# ఓటమి చీకట్లు



చీకటి
ఎన్నడూ..
వెలుతురును గెలవదు
వెలుగులు రాగానే..
చీకటి తుర్రున జారుకుంటుంది
అలాగే కృషి వెలుగుల చేతుల్లో..
అపజయ చీకటి పారిపోవలసిందే !
పక్వానికి వచ్చిన కాయలు..
వెంటనే పండుగా మారవు
కాయల్ని ఓ మూలన భద్రపరిస్తేనే..
కొంత కాలానికి కాయ పండుతుంది
శ్రమ చేసిన వెంటనే....
ఫలితం రాకపోవచ్చునేమో కదా
పట్టువదలని విక్రమార్కుడిలా..
ఎదురు చూస్తేనే గెలుపు వరిస్తుంది !

భానుడి తొలి కిరణాల కోసం..
మొగ్గలు ఆశతో ఎదురుచూస్తున్నాయి
రవి కిరణాల స్పర్శకు..
మొగ్గల రెక్కలు విచ్చుకొని..
నవ్వుల పువ్వులు వికసిస్తాయి
సుగంధ పరిమళాలు వెదజల్లుతాయి !
ప్రతి సూర్యోదయం..
కోటి ఆశల వెలుగులు తెస్తుంది
ఉషోదయాన్ని కృషితో ఆహ్వానించు..
నీ కోరికల మొగ్గలు విచ్చుకొని..
సుపరిమళ పుష్పాలు వికసిస్తూ..
సత్ఫలితాల పంటలను ఇస్తాయి !

మధుపాళీ

# గ్రామ దేవతలకు మొక్కులు



**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామం లో గ్రామ అభివృద్ధి కమిటీ 16 కుల సంఘాల అధ్వర్యం లో శుక్రవారం మహలక్ష్మి,గంగమ్మ,తాతమ్మ గ్రామదేవతలకు మెక్కులను చెల్లించుకున్నారు. గ్రామం లోని ప్రధాన రహదారులలో గంగపుత్ర సంఘం గోల్లెం వేయగా దప్పు చప్పుల్ల మధ్య అమ్మవారి,గంగమ్మ,తతమ్మ ల చిర సార తదితర వస్త్రాలు,పుజసామగ్రి ని ఎదుర్కొంటు వెళ్ళారు. పలు చోట్ల పోతరాజు ల విన్యాసాలు అబురపరిచాయి.వర్షాలు సంవృద్ధిగ కురిసి పాడి పంటలు సంవృద్ధిగ రావలని,గ్రామనికి ఎలాంటి కిడు సోకకుండా చుడలని.అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు ప్రత్యేక పుజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈకార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎడిపెళ్ళి మురళి, సర్పంచ్ తరి రామనుజం, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య, అభివృద్ధి కమిటీ ఉపధ్యక్షుడు మెగిలి దేవదాస్, కోశాధికారి అన్నరపు రాజరెడ్డి, రైటర్ పెంట మహేష్ అభివృద్ధి కమిటీ సభ్యులు అంకతి రాజలింగం, కుమ్మరిపెళ్ళి మల్లేశం, పల్లి పెద్దులు,జిల్లా అనందం,అల్లెపు మహేష్, మాలేపు లక్ష్మణ్, సిలివేరి మహేష్, అక్కపెళ్ళి గంగాధర్,కనపర్తి నరేష్, పట్నం నర్సయ్య, గుడ్ల శ్రావణ్, మగ్గిడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దు



**జనసైన్యం సిటి**

ఇంజనీరింగ్ పీజీ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లు రాలేదని కళాశాల యజమాన్యాలు ఉత్తీర్ణత పొందిన సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే శి పెద్ది శ్రీధర్ రాజు ఆరోపించారు సందర్భంగా శ్రీధర్ రాజు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం ఫీజుల బకాయిలు విడుదల చేయడం లేదు పదివేల కోట్ల వరకు బకాయిలు ఉన్నవి వీటిని వెంటనే ఈ నెలాఖరు వరకు విడుదల చేయాలని అలాగే ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ప్రారంభమైంది జీవో నెంబర్ 8 9 ని విడుదల చేసి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తుంది గత 15 సంవత్సరాల నుండి ఎలాగైతే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయక అడ్మిషన్ ఇచ్చే విధానాన్ని కొనసాగించాలని దీనికి ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకోవాలని బీసీ సంఘాల పక్షాన కోరుతున్నాం విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని చాలామంది పేద విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు ప్రభుత్వం ఈ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తుంది ఈ పథకం ఎత్తివేస్తే విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకమవుతుంది జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారు ప్రాణాలకు తెగించి ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం ఇప్పటికైనా నిధులు విడుదల జీవో నెంబర్ 8 మరియు తొమ్మిదిని రద్దు చేయాలని లేని పక్షం నా ఆర్ కృష్ణయ్య గారి నేతృత్వంలో హైదరాబాదులో లక్షలాది మంది విద్యార్థుల ధర్నా అలాగే అమరణ నిరాహార దీక్ష కూడా సిద్ధం అవ్వడం జరుగుతుంది పేద విద్యార్థుల పథకం కోసం ఎలాంటి ఉద్యమానికైనా బీసీ సంఘాలు సిద్ధంగా ఉన్నాయి ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు న్యాయం చేయాలని బీసీ సంఘాల పక్షాన కోరుతున్నాం.

# ఆవిష్కరణ, సుస్థిర పారిశ్రామిక అభివృద్ధి ద్వారా ఎంఎస్ఎంఈలకు సాధికారత కల్పించడం

డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి

**(జూన్ 27న "ప్రపంచ ఎంఎస్ఎంఈ దినోత్సవం" సందర్భంగా)**



సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (మీవీజుం) ఏ దేశ ఆర్థిక వ్యవస్థకు, దాని సమగ్ర అభివృద్ధికి వెన్నెముక వంటివి. ఇవి స్థానిక, జాతీయ ఆర్థిక వ్యవస్థలకు, ముఖ్యంగా శ్రామిక పేదలు, మహిళలు, యువత, బలహీన వర్గాల వారి సుస్థిర జీవనోపాధులకు దోహదపడతాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మొత్తం వ్యాపారాలలో 90 శాతం, ఉపాధిలో 60 - 70 శాతం, ప్రపంచ జీడీపీలో 50 శాతం వాటా మీవీజులదే. మీవీజులు ఆర్థిక వ్యవస్థలను పరివర్తన చెందిస్తున్నాయి, ఉద్యోగ కల్పన, ఆదాయాన్ని ప్రోత్సహించడం, సమానమైన ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో మీవీజుల పాత్రపై అవగాహన పెంచేందుకు, 2017 నుండి ప్రతి ఏటా జూన్ 27వ తేదీని "ప్రపంచ మీవీజు దినోత్సవం"గా ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ప్రకటించింది.

**సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు అనగా:**

దేశ ఆర్థిక వ్యవస్థకు, స్థానిక ఉపాధి కల్పనకు, గ్రామీణ లేదా వెనుకబడిన ప్రాంతాల్లో పారిశ్రామికీకరణకు ఎంఎస్ఎంఈలు మూలస్తంభాలుగా నిలుస్తున్నాయి. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల వర్గీకరణ వాటి ఉత్పత్తి, పెట్టుబడి, వార్షిక టర్నోవర్‌లపై ఆధారపడి ఉంటాయి. సూక్ష్మ లేదా మైక్రో ఎంటర్‌ప్రైజ్/పరిశ్రమ అనగా ఒక కోటి లోపు పెట్టుబడితో 5 కోట్ల లోపు వార్షిక టర్నోవర్ నమోదు చేయబడుతుంది. చిన్న లేదా స్మాల్ ఎంటర్‌ప్రైజ్ విభాగంలో పెట్టుబడి 10 కోట్ల వరకు ఉంటూ వార్షిక టర్నోవర్ 50 కోట్ల వరకు ఉంటుంది. మధ్యతరహా లేదా మీడియం పరిశ్రమలో 50 కోట్ల వరకు పెట్టుబడులు, 250 కోట్ల వరకు వార్షిక టర్నోవర్ ఉంటుంది.

**జాతీయ అభివృద్ధికి ఎంఎస్ఎంఈల ప్రాముఖ్యత:**

ఎంఎస్ఎంఈలు ఆవిష్కరణ, ఉద్యోగ కల్పన మరియు సుస్థిర అభివృద్ధికి శక్తివంతమైన చోదక శక్తులుగా ఉపకరిస్తున్నాయి. ఎంఎస్ఎంఈలు సాంకేతికత, డిజిటల్ మౌలిక సదుపాయాలు, సరసమైన ఆర్థిక సహాయం, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వాలు మరియు భాగస్వామ్యాలకు ప్రాప్యతను విస్తరించడం ద్వారా సమ్మిళిత వృద్ధిని నడిపిస్తాయి, స్థితిస్థాపకతను బలోపేతం చేస్తాయి మరియు పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయి. డిజిటల్ టెక్నాలజీలు, ఏఐ మరియు గ్రీన్ ఇన్నోవేషన్‌లో వేగవంతమైన పురోగతులు, ఎంఎస్ఎంఈలకు ఉత్పాదకతను పెంచుకోవడానికి అపూర్వమైన అవకాశాలను అందిస్తున్నాయి. నైపుణ్య శిక్షణ, ఆవిష్కరణ మరియు మరింత న్యాయమైన నిబంధనలు ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడానికి ఉత్తమ మార్గాలు. నేటి ఎంఎస్ఎంఈలు రాజకీయ అస్థిరత, యుద్ధాలు మరియు ఘర్షణలు, వాతావరణ మార్పులు మరియు డిజిటల్ మార్పుల వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి, ఇవి వాటి మనుగడను మరింత కష్టతరం చేస్తున్నాయి.

**ప్రపంచ ఎంఎస్ఎంఈల దినోత్సవం-2026 యొక్క ఇతివృత్తం:**

తగినంత రుణ సౌకర్యాలు లేకపోవడం, పేలవమైన మౌలిక సదుపాయాలు మరియు కఠినమైన పరిస్థితులలో పనిచేయడం వంటి కారణాల వల్ల ఎంఎస్ఎంఈలు సజావుగా నడవడం మరింత కష్టతరం అవుతోంది. ప్రపంచ ఎంఎస్ఎంఈల దినోత్సవం-2026 యొక్క ఇతివృత్తం "ఆవిష్కరణ మరియు సుస్థిర పారిశ్రామిక అభివృద్ధి ద్వారా ఎంఎస్ఎంఈలకు సాధికారత కల్పించడం" మరియు "ఏఐ ఆధారిత భవిష్యత్తులో మానవ-కేంద్రీకృత వ్యవస్థాపకత". ఐక్యరాజ్యసమితికి అనుబంధంగా ఉన్న హ్యూమన్-సెంటర్డ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఫోరమ్ "ఎంఎస్ఎంఈల భవిష్యత్ తరం" అనే సమాంతర ఇతివృత్తంతో నడుస్తోంది. ఏఐ ఉత్పత్తి, ఆర్థిక మరియు కార్మిక రంగాలను వేగంగా పునర్నిర్మిస్తున్న తరుణంలో 2026 ఈ దినోత్సవం వచ్చింది. దీని ప్రభావం ఈ రంగంలోని తదుపరి తరానికి నిర్వచనం ఇవ్వబోయే మహిళా సీఈఓలు, యువ వ్యవస్థాపకులు మరియు సూక్ష్మ సంస్థలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

భారతదేశంలో, ప్రభుత్వం మరియు పారిశ్రామిక సంస్థలు ఈ రోజును చిన్న వ్యాపారాల కోసం విధాన సంస్కరణలు, ఆర్థిక చేరిక ప్రయత్నాలు మరియు డిజిటల్ పరివర్తన కార్యక్రమాలను ప్రముఖంగా ప్రస్తావించడానికి ఉపయోగిస్తాయి. భారతదేశంలో 7.4 కోట్లకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయి, ఇవి 32 కోట్లకు పైగా ప్రజలకు ఉపాధి కల్పిస్తూ, జాతీయ జీడీపీకి సుమారు 31.1 శాతం వాటాను అందిస్తున్నాయి. ఈ సంస్థలు మొత్తం ఎగుమతులలో సుమారు 48.6 శాతం వాటాను కూడా అందిస్తున్నాయి.

# విద్యార్థులను అభినందించిన మంత్రి అడ్లూరి



**జనసైన్యం సిటి**

అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల విద్యార్థులను రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభినందించారు. మే 29నుండి 31వరకు నేపాల్ దేశం కాట్మాండ్ లో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్స్ షిప్ పోటీలల్లో పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రూషగాని వినూత్న అండర్ 9-10 బాలికల స్పారింగ్ విభాగంలో ప్రథమ స్థానం నిలువగా అండర్ 14-15 బాలికల స్పారింగ్ విభాగంలో వి నిహారిక ప్రథమ స్థానంలో నిలవగా దాసరి ధనస్విని 9-10 విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు.ఓదెల గ్రామానికి చెందిన లాగిశెట్టి శరణ్య 16-17 బాలికల స్పారింగ్ విభాగంలో తృతీయ స్థానంలో నిలిచి బ్రౌంజ్ మెడల్ సాధించగా అండర్ 17-18 బాలికల స్పారింగ్ విభాగంలో ఎంబడి చందన తృతీయ స్థానం స్థానం బ్రౌంజ్ సాధించారు. కరాటే మాస్టర్ కాలువల రమేష్ ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలువగా వీరిని మంత్రి లక్ష్మణ్ కుమార్ అభినందించారు.

# అంగన్వాడి టీచర్ల ఆగడాలు




**జనసైన్యం సిటి**

అంగన్వాడీ స్కూల్ లో చిన్నారి ఏడుస్తుందని కాళ్ళ తో చిన్నారి కడుపు మీద తన్నింది. చిన్నారి మెటుకుల మీద నుండి కింద పడింది. మీ పిల్లలను అంగన్వాడీ సెంటర్స్ కు పొంపినప్పుడు గమనిస్తూ ఉండాలి. కొంతమంది పిల్లలు ఏడుస్తూ ఉంటే వాళ్ళని ఓదార్చే ఓపిక ఉండదు. అందరు అలా చేస్తారు అని కాదు కానీ మన పిల్లలను ఇతరలు అలా కొడితే మనము తట్టుకోలేము. జాగ్రత్తగా గమనించగలరు. పన్వెల్ తాలూకాలోని నాందావ్ ప్రాంతంలో ఒక అంగన్వాడీ చిన్నారిని ఒక మహిళ కాళ్లతో దారుణంగా తన్నుతూ కొట్టిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన ఎవరికైనా "పిల్లలను అసలు బడికి పంపించాలా వద్దా?" అనే భయం, ఆందోళన కలగక మానవు. అంత చిన్న చిన్నారి పై అంత నిర్దయగా దాడి చేయడానికి ఆ మహిళకు మనసెలా ఒప్పిందో అర్థం కావడం లేదు. ఈ ఘటన అత్యంత విచారకరం మరియు తీవ్రంగా ఖండించదగినది. బాధితురాలైన ఆ చిన్నారికి తక్షణమే న్యాయం జరగాలని, ఆ అమానుషానికి ఒడిగట్టిన మహిళపై పరిపాలనా యంత్రాంగం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల నుండి తీవ్రంగా డిమాండ్ వస్తుంది.

# వికలాంగుల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి హెలెన్ కెల్లర్ !

## (27 జూన్ "హెలెన్ కెల్లర్ దినోత్సవం" సందర్భంగా)

డాక్టర్ : మధుసూదన్ రెడ్డి బుర్ర



హెలెన్ కెల్లర్ లాంటి కొందరు అభాగ్యులు వినికిడి సమస్యలతో పాటు దృష్టి దోషాలను కూడా కలిగి ఉండడం దురదృష్టకరం. ఇలాంటి చెవిటి-అంధుల హక్కుల కోసం పోరాటం చేసిన ధీర వనితగా బహుముఖ ప్రజ్ఞాశాలి హెలెన్ కెల్లర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. ఇలాంటి శారీరక వైకల్యం కలిగిన అభాగ్యుల పట్ల పౌర సమాజం సానుకూలంగా స్పందించాలనే అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 25 జూన్ నుంచి 01 జూలై వరకు నిర్వహించే "చెవిటి-అంధుల అవగాహన వారం (డెఫ్-బ్లైండ్ అవేర్‌సెస్ వీక్)"లో భాగంగా 27 జూన్ రోజున "హెలెన్ కెల్లర్ దినోత్సవం" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచవ్యాప్తంగా 15 మిలియన్లకు పైగా బధిర-అంధులు ఉన్నట్లు అంచనా. ప్రఖ్యాత చెవిటి - అంధురాలు హెలెన్ కెల్లర్ జన్మదినం 27 జూన్ కూడా ఈ వారోత్సవాల్లో రావడం ప్రత్యేకం సందర్భంగా తీసుకోవాలి. చెవిటి-అంధులను అక్కున చేర్చుకోవడం, వారి హక్కుల హననాన్ని వ్యతిరేకించడం, ఆ వర్గాలకు అన్ని అవకాశాలు కల్పించడం, కెల్లర్ రచనలను చదవడం, హెలెన్ జీవితం నుంచి ప్రేరణ పొందడం లాంటివి నిత్యం జరగాలి.

### బహుముఖ ప్రజ్ఞాశాలి చెవిటి-అంధురాలైన హెలెన్ కెల్లర్:

బధిర-అంధులకు ప్రేరణగా నిలుస్తున్న హెలెన్ కెల్లర్ ఒక చురుకైన, ఆకర్షణీయమైన వక్త, ప్రఖ్యాత రచయిత, అంగవైకల్య వర్గాల పక్షపాతి, వారి అభ్యున్నతికి జీవితాన్ని అర్పించిన త్యాగశీలి. అత్యంత ప్రభావం కలిగించే ఉపన్యాసాలు, ప్రేరణ నింపే రచనలు, అంగవైకల్యం కలిగిన వర్గాల పక్షాన నిలవడం లాంటి పలు సద్గుణాలు కలిగిన హెలెన్ కెల్లర్ 27 జూన్ 1880న అమెరికాకు చెందిన అలబామాలో జన్మించారు. తన 19వ నెలలోనే వినికిడితో పాటు కంటి చూపును కోల్పోయిన చిన్నారి కెల్లర్ నిరుత్సాహపడకుండా తన జీవిత పోరాటాన్ని కొనసాగించింది. తన గురువు అన్నే సుల్లివన్ సహాయంతో చదువులతో పాటు ఆత్మ-ఆవిష్కరణను కొనసాగించింది. విద్యను కొనసాగిస్తూ బి. ఏ ఆర్ట్స్ డిగ్రీ పొందిన తొలి బధిర-అంధురాలిగా రికార్డు నెలకొల్పింది. పలు ప్రేరణాత్మక పుస్తకాలు రచించిన హెలెన్ కెల్లర్ తన ఆత్మకథను "ది స్టోరీ ఆఫ్ మై లైఫ్" అనే పేరుతో రాయడం, అది బహుళ ప్రచారం పొందడం జరిగింది. చెవిటి-అంధులాలైనప్పటికీ కెల్లర్ దాదాపు 35 దేశాలు తిరిగి తన ప్రసంగాలను కొనసాగించడం, వికలాంగులకు దారి దీపంగా నిలవడం జరిగింది. చేతి వేళ్ల సైగల భాష, పెదవుల కదలికల చేతులతో స్పర్శిస్తూ అర్థం చేసుకోవడం, ఫింగర్-స్పెల్లింగ్ బ్రెయిలీ లిపి లోతులు నేర్చుకోని తన సత్తా చాటుతూ పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు, గౌరవాలు పొందారు. దివ్యాంగుల సంక్షేమానికిభారీగా నిధులను సేకరించింది. 30 జూన్ 1925న అంతర్జాతీయ లయన్స్ సంస్థలో పాల్గొని మాట్లాడుతూ అంధుల జీవితాల్లో వెలుగులు నింపాలని, "అంధత్వ నివారణ భటులు (నైట్స్ ఆఫ్ బ్లైండ్)"గా నిలవాలని కోరారు. కెల్లర్ పుట్టిన రోజు 27 జూన్‌న "హెలెన్ కెల్లర్ డే"గా పాటించడం జరుగుతున్నది. తన గురువు సుల్లివెన్ చనిపోవడంతో ఒంటరితనాన్ని గడిపి హెలెన్ కెల్లర్ 01 జూన్ 1968న తుదిశ్వాస విడిచింది.

చెవిటి-అంధుల పట్ల అవగాహనలో భాగంగా పౌర సమాజం తమ సమయాన్ని కేటాయిస్తూ, సంపదను వెచ్చిస్తూ, మేధను ఉపయోగిస్తూ వికలాంగుల చీకటి జీవితాల్లో వెలుగులు నింపే చర్యలకు పూనుకోవాలి. హెలెన్ కెల్లర్ దినోత్సవంలో భాగంగా ఆ మహనీయురాలి విజయ గాథలు వినిపించడం, అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, ప్రచార మాధ్యమాల్లో ప్రచారం నిర్వహించడం, మూఢ విశ్వాసాలను మట్టు పెట్టడం, అందరినీ కలుపుకొని అభివృద్ధి బాటన నడవడం లాంటివి ఏర్పాటు చేయాలి. చెవిటి వారిని, అంధులను అక్కున చేర్చుకోవడం మరువరాదని పిలుపునిచ్చిన కెల్లర్ పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శనీయం. సూర్యున్ని చూసే వారికి తన నీడ కనిపించదని నమ్మిన కెల్లర్ జీవితం మనకు ప్రేరణాత్మకం, అనుసరణీయం, అభినందనీయం.



# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ .
టేబుల్ టెన్నిస్ .చెస్
.క్యారం బోర్డు రంగంలో
ఆసక్తిగలవారికి గంటకు
300 రూపాయల చొప్పున
కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్
టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు
ఇవ్వబడును. ముందస్తు బుకింగ్
చేసుకున్న వారికి ఇవ్వబడును
బుకింగ్ చేసుకోవాల్సిన
ఫోన్ నెంబర్
9246966660



## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి
రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం

## సోదర భావానికి ప్రతీక మొహర్రం హర్రం..



**జనసైన్యం సిటి**

మొహర్రం సందర్భంగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ధర్మపురిలో మొహర్రం వేడుకలు పాల్గొన్నారు. ఈసందర్భంగా పట్టణంలోని నంది చౌరస్తాలో పీరీలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా హిందూ, ముస్లీంలు సోదరభావంతో కలిసి పీర్ల పండుగ జరుపుకుంటారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజాస్వామ్యా దేశంలో భవిష్యత్తు తరాల కోరకు ఇదే సంస్కృతిని కొనసాగించాలని మంత్రి కోరారు.

## నాట్య ప్రతిభకు బీసీ జేఏసీ ఘన సన్మానం



**జనసైన్యం సిటి**

రాజమండ్రిలో నిర్వహించిన కళా సమ్మేళనం-2026 నృత్య ప్రదర్శన పోటీల్లో ప్రథమ బహుమతి సాధించి హుజురాబాద్ ప్రాంతానికి గుర్తింపు తీసుకొచ్చిన చిన్నారి బిల్లా తన్వితను హుజురాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని పద్మాలయ క్లాత్ షోరూంలో నిర్వహించిన కార్యక్రమానికి బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాట్యాచార్యుడు వెంకటేశ్వర్లు శిక్షణలో ప్రతిభ కనబరిచిన తన్విత రాజమండ్రిలో జరిగిన పోటీల్లో అద్భుత ప్రదర్శనతో ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమన్నారు. వంగర గ్రామానికి చెందిన, ప్రస్తుతం హుజురాబాద్‌లో నివసిస్తున్న బిల్లా రాజ్‌కుమార్, దీప్తి దంపతుల కుమార్తె తన్విత భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి హుజురాబాద్‌కు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కళతో పాటు విద్యలోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షుడు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, పల్లె ప్రశాంత్, తాటిపాముల కనకయ్య, దేవసాని ప్రియదర్శిని, మంద బిక్షపతి, దొంత హరికిషన్, మంచికట్ల విజయ్‌కుమార్, గాజర్ల బుచ్చిరాజం, మావునూరి ప్రవీణ్‌కుమార్, కొలిపాక క్రాంతి, జీవన్‌కుమార్, పోగు సమ్మయ్య, రజనీకాంత్ తదితరులు పాల్గొని తన్వితతో పాటు ఆమె తల్లిదండ్రులను అభినందించారు.

## యాదగిరి సునీల్ రావుకి ఓటరు నమోదు

## ఫారాలను అందజేసిన బూత్ లెవల్ అధికారులు



**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగరానికి సంబంధించిన బూత్ లెవెల్ అధికారులు (BLO) ఈరోజు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ని కలిశారు. ఈ సందర్భంగా, ఓటరు జాబితా సవరణ (SIR) ప్రక్రియలో భాగంగా ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించిన ఫారాలను బూత్ లెవల్ అధికారులు (BLO) యాదగిరి సునీల్ రావుకి అందజేయడం జరిగింది.లి యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లాలో ఒక్క ఓటరు కూడా మిస్ కాకుండా, ప్రతి ఒక్కరికీ ఓటరు ఫారాలు చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు,బూత్ లెవెల్ అధికారుల (BLO) పై నిరంతర పర్యవేక్షణ ఉండాలి,ప్రతి ఓటరుకు ఫారాలు పంపిణీ చేయడంతో పాటు, ఆ ఫారాలను తిరిగి వారి నుంచి వసూలు (కలెక్షన్) చేసుకునేంత వరకు బూత్ లెవెల్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని అధికారులను సూచించడం జరిగింది.

# చట్టాలకు - పారదర్శకతకు అన్ని సంస్థలూ సమానమే.



డాక్టర్

కోలాహలం రామ్ కిశోర్

భారత రాజకీయాల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ( ఆర్ఎస్ఎస్)ను గురించిన చర్చ ఎప్పుడూ కొనసాగుతూనే ఉంది. ఇది కేవలం ఒక సంస్థ గురించిన చర్చ మాత్రమే కాదు.దాని అధికార నిర్మాణం, భావజాల ప్రభావం, రాజకీయ జవాబుదారీతనం, ప్రజాస్వామ్య పారదర్శకత వంటి మౌలిక ప్రశ్నల చుట్టూ తిరుగుతుంది. తాము రాజకీయాలకు అతీతమైన సాంస్కృతిక సంస్థ అని... ఆర్ఎస్ఎస్ దశాబ్దాలుగా చెబుతున్నప్పటికీ, దేశ రాజకీయ, పరిపాలనా, విద్యా, కార్మిక, విద్యార్థి, మత రంగాలపై దాని ప్రభావం ఎంత విస్తృతంగా ఉందో చూస్తే ఆ వాదనపై సహజంగానే అనేక ప్రశ్నలు ఉదయిస్తాయి.



ఇటీవలి కాలంలో కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే లేవనెత్తిన ప్రశ్నలు, ఆర్ఎస్ఎస్ సంస్థాగత నిర్మాణం, నిధుల పారదర్శకత, చట్టబద్ధ స్థితి, రాజకీయ ప్రభావం వంటి అంశాలను మళ్లీ జాతీయ చర్చలోకి తెచ్చాయి.

ఈ చర్చలో ప్రధానమైన అంశం ఒకటే -- దేశంలోని వేలాది స్వచ్ఛంద సంస్థలు, మానవహక్కుల సంఘాలు, పరిశోధనా సంస్థలు, విద్యాసంస్థలు, మీడియా సంస్థలు ప్రభుత్వ నియంత్రణలకు, ఆర్థిక తనిఖీలకు లోబడాల్సి వస్తుంటే, దేశంలో అత్యంత ప్రభావవంతమైన భావజాల సంస్థగా చెప్పబడే ఆర్ఎస్ఎస్ మాత్రం అదే ప్రమాణాలకు లోబడి ఉండాలి కదా?

గత దశాబ్ద కాలంగా కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధుల నియంత్రణ చట్టం (ఎఫ్.సీ.ఆర్.ఏ.) అమలును మరింత కఠినతరం చేసింది. వేలాది స్వచ్ఛంద సంస్థల లైసెన్సులు రద్దయ్యాయి. అనేక ఎన్జీవోల బ్యాంకు ఖాతాలు స్తంభింపజేయబడ్డాయి. ప్రభుత్వం వాదన ప్రకారం, నిధుల వినియోగంలో పారదర్శకత, జాతీయ భద్రత, చట్టబద్ధత కోసం ఈ చర్యలు అవసరం. అదే సమయంలో ప్రతి సంస్థ తన ఆదాయ-వ్యయాల లెక్కలు, విరాళాల మూలాలు, ఆర్థిక నివేదికలు సమర్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వం నొక్కిచెబుతోంది. ఈ నేపథ్యంలో సహజంగానే ఒక ప్రశ్న ఎదురవుతోంది: ప్రజా జీవితంపై ఇంతటి ప్రభావం చూపే ఆర్ఎస్ఎస్‌కు కూడా ఇదే ప్రమాణాలు వర్తించాలా? లేదా?

ఆర్ఎస్ఎస్‌కు ప్రత్యక్షంగా దేశవ్యాప్తంగా ఒకే రకమైన కేంద్రీకృత ఆర్థిక నిర్మాణం లేదని దాని అనుకూల వర్గాలు చెబుతాయి. కానీ వాస్తవంగా చూస్తే విద్యారంగంలో విద్యా భారతి, విద్యార్థి రంగంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ), కార్మిక రంగంలో భారతీయ మజ్దూర్ సంఘ్, రైతు రంగంలో భారతీయ కిసాన్ సంఘ్, మత రంగంలో విశ్వహిందూ పరిషత్, రాజకీయ రంగంలో బీజేపీ వంటి అనేక అనుబంధ సంస్థల విస్తృత, నెట్‌వర్క్ సంఘ్ పరివార్ రూపంలో పనిచేస్తోంది. ఈ సంస్థలన్నీ చట్టపరంగా వేర్వేరు సంస్థలైనా, వాటి భావజాల దిశ, నాయకత్వ శిక్షణ, కార్యక్రమాల సమన్వయం ఒకే కేంద్రంతో ముడిపడి ఉన్నాయని రాజకీయ శాస్త్రవేత్తలు చాలాకాలంగా విశ్లేషిస్తున్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆర్ఎస్ఎస్‌ను దాని నాయకులు తరచూ వర్ణిస్తుంటారు. అధికారిక సమాచారం ప్రకారం దేశవ్యాప్తంగా లక్షలాది స్వయంసేవకులు, దశలవారీగా పెరుగుతున్న శాఖలు, వేలాది విద్యా-సామాజిక సంస్థలు ఈ నెట్‌వర్క్‌లో భాగంగా ఉన్నాయి. ఇంత పెద్ద సామాజిక శక్తి దేశ విధానాలపై ప్రభావం చూపడం సహజమే. కానీ ప్రభావం ఉన్న చోట జవాబుదారీతనం కూడా ఉండాలి కదా!

ప్రజాస్వామ్యంలో శక్తి ఎంత ఎక్కువగా ఉంటే, పారదర్శకత కూడా అంతే అవసరం మరింత ఎక్కువగా ఉంటుంది.

ఆర్ఎస్ఎస్ ఒక రాజకీయ పార్టీ కాదనేది నిజం. అది ఎన్నికల్లో పోటీ చేయదు. అభ్యర్థులను నిలబెట్టదు. కానీ రాజకీయ శాస్త్రంలో రాజకీయ ప్రభావం అంటే కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం మాత్రమే కాదు. విధానాలపై ప్రభావం చూపడం, ప్రభుత్వ నిర్ణయాలను ప్రభావితం చేయడం, నాయకత్వాన్ని తీర్చిదిద్దడం, ఓటర్ల అభిప్రాయాలను మలచడం కూడా రాజకీయ సాంస్కృతి (పొలిటికల్ కల్చర్) లో భాగమైన చర్యలే. ఈ కోణంలో చూస్తే బీజేపీతో ఆర్ఎస్ఎస్ సంబంధం కేవలం భావజాల సాన్నిహిత్యాన్ని మించి ఉందని విమర్శకులు వాదిస్తారు.

బీజేపీకి చెందిన అనేక అగ్రనేతలు ఇప్పటికీ ఆర్ఎస్ఎస్ ప్రచారకులుగా పనిచేసిన నేపథ్యం కలిగి ఉన్నారు. ఎన్నికల సమయంలో వేలాది స్వయంసేవకులు క్షేత్రస్థాయిలో పనిచేస్తారనే విషయం కూడా రహస్యమేమీ కాదు. కీలక విధాన అంశాలపై సంఘ్ పరివార్ సమావేశాలు జరగడం, ప్రభుత్వ నిర్ణయాలపై సంఘ్ నాయకుల అభిప్రాయాలు వెలువడడం కూడా తరచుగా కనిపించే అంశాలే. అందువల్ల ఆరెస్సెస్ తాము రాజకీయాలకు పూర్తిగా అతీతమని చెప్పడం వాస్తవ పరిస్థితులతో పూర్తిగా సరిపోదనే విమర్శ బలపడుతోంది.

ఇక్కడ మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే? నిధుల ప్రశ్న. ఇటీవల రామమందిర నిర్మాణానికి సంబంధించిన విరాళాల వినియోగంపై వచ్చిన ఆరోపణలు నిజమా కాదా అన్నది విచారణల ద్వారా తేలాలి. కానీ అలాంటి ఆరోపణలు రావడమే ప్రజల్లో ఒక సందేహాన్ని సృష్టిస్తుంది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది హిందూ భక్తులు ఇచ్చిన విరాళాలు, బంగారం, వెండి , భూములు, డబ్బు వంటి కానుకలు, ముడుపులు వంటి ఆస్తుల నిర్వహణ విషయంలో అత్యున్నత స్థాయి పారదర్శకత ఎంతో అవసరం. ఎందుకంటే మతపరమైన విశ్వాసం ప్రజాస్వామ్యంలో అత్యంత సున్నితమైన అంశం. అక్కడ నమ్మకం దెబ్బతింటే దాని ప్రభావం కేవలం ఒక సంస్థపై కాకుండా సామాజిక విశ్వాస వ్యవస్థపై పడుతుంది.పైగా ఆరెస్సెస్, బీజేపీ మొదటి నుండి క్రైస్తవ సంస్థలపై, ముస్లిం సంస్థల ఆస్తులపై ( వక్ఫ్ భూములు, విద్యా సంస్థలు, భవనాలు వాటి కార్యక్రమాల) రికార్డ్స్, దస్తావేజులు, ఓనర్ షిప్ పై అనేక ఆంక్షలతో చట్టాలు చేసింది. ఈ నేపథ్యంలో ఆరెస్సెస్ కూడా ఇవే చట్టాలకు, శాసనాలకు, సంప్రదాయాలకు ఏలా అతీతం అవుతుంది!? అని ఇతర మత, సాంస్కృతిక, విద్యా, వైద్య సంస్థలు కూడా బీజేపీ, ఆరెస్సెస్ సంస్థలను ప్రశ్నిస్తున్నాయి.

ఆర్ఎస్ఎస్‌పై ఇలాంటి విమర్శలు కొత్తవి కావు. అదే విధంగా ఆర్ఎస్ఎస్‌కు ఉన్న సామాజిక సేవా కార్యక్రమాలు, విపత్తుల సమయంలో చేసిన సహాయక చర్యలు, గ్రామీణ స్థాయిలో నిర్మించిన కేడర్ వ్యవస్థను ప్రశంసించే వర్గాలు కూడా చాలానే ఉన్నాయి. ప్రజాస్వామ్యంలో ఏ సంస్థనైనా సంపూర్ణంగా మంచిదిగా లేదా పూర్తిగా చెడ్డదిగా చిత్రీకరించడం సరైన పద్ధతి కాదు. కానీ విమర్శలకు సమాధానం ఇవ్వకుండా, ప్రశ్నలను రాజకీయ కుట్రగా ఒక్క మాటలో కొట్టిపారేయడం కూడా ప్రజాస్వామ్య సంస్కృతి అనిపించుకోదు.

నిజానికి ఈ చర్చ ఆర్ఎస్ఎస్ గురించి మాత్రమే కాదు. భారతదేశంలో అన్ని శక్తివంతమైన సంస్థలకు ఒకే ప్రమాణం ఉండాలా లేదా అన్నదే అసలు ప్రశ్న. దీని గురించి. ప్రభుత్వం ఎన్జీవోల ఆదాయ-వ్యయాల లెక్కలు అడిగితే, విదేశీ నిధుల వినియోగంపై ఆరా తీస్తే, కార్పొరేట్ సంస్థలకు ఆడిట్లు తప్పనిసరి చేస్తే, ప్రజా జీవితంపై ప్రభావం చూపే భావజాల సంస్థలు కూడా అదే స్థాయి పరిశీలనను ఎదుర్కోవాలి.

ప్రజాస్వామ్యంలో విశ్వాసానికి మూలం పారదర్శకత. పారదర్శకత లేని ఏ సంస్థ పైనైనా చివరికి అనుమానాలు తలెత్తడం సహజం.

ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు నేడు ఎదుర్కొంటున్న పెద్ద సవాలు ఇదే. ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చే రాజకీయ పార్టీలు మాత్రమే కాదు, వాటి వెనుక ఉన్న భావజాల,మత, ఆర్థిక, సామాజిక శక్తి కేంద్రాలు కూడా ప్రజా పరిశీలనకు లోబడాలి. భారతదేశంలో ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలపై జరుగుతున్న చర్చను కూడా ఇదే దృక్కోణంలో చూడాలి.

చివరికి ప్రశ్న చాలా సరళమైనది. దేశంలోని సాధారణ ఎన్జీవో నుంచి చిన్న సామాజిక సంస్థ వరకు అందరూ తమ లెక్కలు చూపాల్సిందే అయితే, దేశంలో అత్యంత ప్రభావవంతమైన భావజాల ఉద్యమం కూడా అదే ప్రమాణాన్ని అనుసరించడానికి సిద్ధంగా ఉందా? ప్రజాస్వామ్యంలో నిజమైన నైతిక అధికారం విమర్శలకు అతీతంగా ఉండటంలో కాదు; ప్రజల ముందు జవాబుదారిగా నిలబడటంలో ఉంది. అదే పరీక్షను నేడు ఆర్ఎస్ఎస్ ఎదుర్కొంటోంది.

# రన్నింగ్ కాలమ్

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు
కోటిన్నర ప్రమాద బీమా
కుటుంబ భద్రత కోసం
అందివచ్చిన ఆర్థిక ధీమా

ప్రజల శ్రేయస్సు కోసమే
ఉన్నాయి సంక్షేమ స్కీములు
లక్ష్యం పక్కదారి పడితే
అయిపోతాయి స్కాములు



-పెనుగొండ బసవేశ్వర్..

## రెండేళ్లుగా మత్స్యకార బతుకులు చితికి పోతున్నాయి!



**జనసైన్యం సిటీ**

తెలంగాణలో మత్స్యకారులను రేవంత్ రెడ్డి నమ్మించి మోసం చేసి నిట్ట నిలువునా ముంచిందని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్యలు మండిపడ్డారు.శుక్రవారం రోజు ప్రెస్ నోట్ విడుదల చేసి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలు ఇవ్వకుండా మచ్చకర కుటుంబాలను మోసం చేసి నిండా ముంచిందని అన్నారు.గత బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా హరీష్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా చెరువుకుంటలను ప్రక్షాళన చేసి మిషన్ కాకతీయ ద్వారా పూడిక తీసి లోతు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి వాటి ద్వారా చెరువుకుంటలను నింపడమే కాకుండా అటు సాగునీరు ఇచ్చి రైతులను ఇటు ఉచితంగా చేప పిల్లలను చెరువుకుంటల్లో పోసి మత్స్యకారులు ఆర్థికంగా బలపడడానికి కృషి చేస్తే నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉచితంగా చేప పిల్లలను ఇవ్వకుండా గత రెండు సంవత్సరాలుగా ఆర్థికంగా ఎదగకుండా చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు.మత్స్యశాఖ కార్పొరేషన్కు డబ్బులు కేటాయించకుండా మత్స్యకారులకు ఇవ్వాల్సినటువంటి సబ్సిడీ వాహనాలను ఇవ్వకుండా ఏగనామం పెట్టి నిండా ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంవత్సరానికి ఇవ్వాల్సిన ఉచిత చేప పిల్లలను జూలై మాసంలోనే పంపిణీ చేయాలని అన్ని చెరువు కుంటలలో చెక్ జామలలో చేప పిల్లలు పోయాలని అదేవిధంగా సబ్సిడీ వాహనాలను అందించాలని లేకుంటే అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కీసరి పాపయ్య, రెడ్డి యాదగిరి ముదిరాజ్, రావుల రాజు, రేగుల దేవయ్య, యాట రాజేష్, బుస్స మహేష్, పంగ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మత్తు పదార్థాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన పోస్టర్ ఆవిష్కరణ



**జనసైన్యం సిటీ**

కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ (ఆపదలో సహాయానికి రా) ఆధ్వర్యంలో నేడు జూన్ 26 అంతర్జాతీయ మత్తుపదార్థాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన పోస్టర్ ను నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ ఆవిష్కరించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపి కృష్ణ తెలిపారు. తీగలగుట్టపల్లిలోని మేయర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ కోలగాని శ్రీనివాస్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ యువత ఉన్నత లక్ష్యాలను సాధించుటకు మత్తు పదార్థాలు అవరోధమని పేర్కొంటూ మంచి స్నేహితులను ఎంచుకోవడం ద్వారా ఆరోగ్య వంతమైన జీవితంతో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ మత్తుపదార్థాల వల్ల జరిగే తీవ్రమైన అనర్థాలు గూర్చి అవగాహన కలిగి ఉండి సమాజాన్ని చైతన్య పరచాలన్నారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఆర్ గోపికృష్ణ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన శరీరానికి, శాంతియుతమైన మనస్సుకు మరియు ప్రకాశవంతమైన భవిష్యత్తుకు మత్తు పదార్థాలు హానికరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆర్. గోపి కృష్ణ, మాదవ డివిజన్ కార్పొరేటర్ సాదవేని లావణ్య మునిందర్, నగునూరు గ్రామ సర్పంచ్ సాయిల్ల శ్రావణి మహేందర్, ఆసరా ఫౌండేషన్ సభ్యులు కె. ప్రవీణ్, జి. తిరుపతి, ఎం. రవిచందర్, ఎస్. నిఖిల్, కె. సంజీవరావు, వి. అద్వైత్ తదితరులు పాల్గొన్నారు.

# గుట్టలను మింగేస్తున్న 'డిబిఎల్' మాఫియా..!

**జనసైన్యం సిటీ**

కనకంటి నరేశ్ న్యాయవాది,సహజ వనరుల పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు



కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి గ్రామ శివారులో డిబిఎల్ కంపని మట్టిని,నేషనల్ హైవే అభివృద్ధి పేరిట నామరూపాలు లేకుండా చేశారు ఇప్పుడు గుట్టలను కనుమరుగు చేసేందుకు డిబిఎల్ కంపని పక్కా ప్లాన్ వేశారు. ఇప్పటికే యధేచ్ఛగా జరుగుతున్న పరిస్థితి బహిరంగ రహస్యమే. ఈ ప్రక్రియలో చక్రం తిప్పుతున్న వారి ముందు అధికారులు తలొగ్గుతున్నారా..? లేక పాత అనుభవాలనే పునరావృతం చేయబోతున్నారా..? అన్నది ఇప్పుడు గట్టుదుద్దెనపల్లి గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.అధికారులే కాదు అప్పటి పాలకవర్గం మారి ఇప్పుడున్న పంచాయతీ కొత్త పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో పాలకవర్గం ఎలాంటి ప్రణాళికతో ముందుకుసాగుతుంది అనేది ప్రశ్నగా మారింది.

గట్టుదుద్దెనపల్లి గ్రామ శివారులో ఒకప్పుడు గంభీరంగా కనిపించిన పెద్దగుట్ట..ఇప్పుడు కేవలం జ్ఞాపకాల్లో మాత్రమే మిగిలింది. డిబిఎల్ యంత్రాల కర్కశత్వానికి ఆ గుట్ట,మట్టి వారు కూడా పాత దారిలోనే పయనిస్తారా..? అనేది ఇప్పుడు గట్టుదుద్దెనపల్లి గ్రామ ప్రజలకు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

**సర్వేలు జోరు..అంతర్మథనంలో ఊరు!**

గుట్టపై క్రషర్ ఏర్పాటుకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే మైనింగ్ వ్యాపారులు తమ పలుకుబడిని ఉపయోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వేలు పూర్తి చేస్తున్నారని సమాచారం అధికారులు సైతం గుట్టపప్పుడు కాకుండా వీరికి సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మట్టి మాయమైనప్పుడే ఊరు మూగబోయింది,ఇప్పుడు క్రషర్ పేరిట గుట్టకు గురిపెడుతున్నారన్న వినికిడి తో ఊరిలో అంతర్మథనం మొదలైంది అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా స్పందించాలి.గతంలో జరిగిన తప్పును సరిదిద్దుకోలేకపోయినా, కనీసం ఉన్న మట్టినైనా,గుట్టనైనా కాపాడుకోవాల్సిన బాధ్యత



రోజుకింత కరిగిపోతుంది.నాడు పంచాయతీ పాలకవర్గం,అప్పటి అధికారులు, ఊరి పెద్దలు అందరూ చూస్తూ ఉండగానే ఆ గుట్ట,మట్టి విధ్వంసం జరిగిపోయింది. ఇప్పుడు గుట్టలోని గుండును సైతం తరలించి డిబిఎల్ కంపని సొమ్ము చేసుకుంటుంది కాసుల కక్కుర్తిలో పడి కొందరు మైనింగ్ వ్యాపారులు ఈ గుట్టను కూడా నేలమట్టం చేసేందుకు సర్వేలు మొదలుపెట్టారని వినికిడి. ఒకప్పుడు మట్టి పోయినా మేల్కోని వ్యవస్థ, పంచాయితీ పాలకవర్గం, ఇప్పుడు జరుగుతున్న విధ్వంసాన్ని అడ్డుకుంటుందా..? లేక మళ్లీ 'మామూలు'గానే మిన్నకుండిపోతుందా..? అనేదే ఇక్కడ సందిస్తున్న ప్రశ్న.

**గతం ఒక చేదు పాఠం..**

గతంలో జరిగిన విధ్వంసం కళ్ళముందే ఉంది.గుట్టను తవ్వేస్తుంటే పర్యావరణ దెబ్బతింటుంటే ఊరి పొలాలపై దుమ్ముధూళి పడుతుంటే, అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం లేదు గట్టుదుద్దెనపల్లి, నిజాయితీగూడెం, మల్లాపూర్,పోలంపల్లి గ్రామాల ప్రజా ప్రతినిధులు సైతం మాకేమీ సంబంధం లేదన్నట్లుగా ఉంటున్న పరిస్థితి కొత్తేమీ కాదు.దాంతో పాటూ గత ప్రభుత్వ హాయాంలో కాంట్రాక్టర్ నుండి అందిన కాడికి డబ్బులు దండుకొని ఎదేచ్చగా అనుమతులు ఇచ్చిన ఘటన ఆయా గ్రామాల్లోని సగటు మానవునికి విధితమే దీంతో ఆయా గ్రామాల మధ్యలోనున్న గుట్టలు అస్థిపంజరంలా మారిపోయాయి. ఆ చేదు అనుభవం నేర్పిన పాఠాన్ని ఇప్పటి గట్టుదుద్దెనపల్లి గ్రామ పాలకవర్గం గుర్తుంచుకుంటుందా..? లేక ప్రజలపై మరీ ముఖ్యంగా ఇప్పుడున్న పంచాయితీ పాలకవర్గం పై ఉంది.

**అనుమతి గోరంత... తవ్వేది కొండంత..**

ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన సహజ వనరులు భూమిని నమ్ముకున్న అన్నదాతలకు అండగా నిలవల్సిన సారవంతమైన చెరువు నల్లమట్టి నేడు అక్రమార్కుల పాలిట వరంగా మారిందనటానికి సజీవ సాక్ష్యం గ్రామంలోని రాళ్లచెరువులో సాగుతున్న అక్రమ నల్లమట్టి మాఫియా దందా ఈ దందా అనుమతికి ముందు నుండే మూడు పువ్వులు ఆరు కాయలుగా రేయింబవళ్లు విరాజిల్లుతుంది చెరువు మట్టి పదుతులు ఊరికే ఉపయోగం అంటూ వారి అవసరాల ముసుగులో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా రంగంలోకి దిగిన డిబిఎల్ దళారులు గ్రామ పంచాయతీ నుండి ఎన్వోసీ ఇరిగేషన్ శాఖ నుండి అనుమతులు పొందక ముందే ప్రభుత్వ ఖజానాకు కన్నం వేసి లక్షలాది రూపాయల మట్టిని అప్పటికే దండుకున్నారు గుట్టలను విధ్వంసం చేసింది చాలదన్నట్లు M/s Dilip Buildcon Ltd. మాఫియా కరీంనగర్-వరంగల్ ఫోర్ లేనింగ్ రోడ్ ప్రాజెక్టు కై నీటి పారుదల & కమాండ్ ఏరియా అభివృద్ధి శాఖ (I&CAD) రోడ్డు నిర్మాణాని టైం రాళ్ళ చెరువు లోని 5000/-క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వుకోటానికి మాత్రమే అనుమతినిస్తూ అది కూడా అనుమతి తేది నుండి 15రోజులపాటు మాత్రమే చెల్లుబాటు అవుతుందని అదేవిధంగా గరిష్టంగా లోతు 1మీటర్ మాత్రమే ఉండాలని కొన్ని షరతులతో కూడిన అనుమతులు ఇచ్చింది దానికి ఇతరత్రా చార్జీలు కలుపుకొని రూ. 9,77,550/-డిబిఎల్ వాళ్ళు చెల్లించటం జరిగింది సంబంధిత శాఖ ఇచ్చిన ఉత్తర్వులు కాలం చెల్లిన డిబిఎల్ మాఫియా మాత్రం ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతుందని చెప్పటానికి గ్రామంలోని రాళ్ళ చెరువే సజీవ సాక్ష్యం .అయితే ఎక్కడైతే పర్యావరణాన్ని రక్షించాల్సిన అటవీ శాఖ, మైనింగ్ శాఖ, ఇరిగేషన్ కాలుష్య నియంత్రణ మండలి వంటి వ్యవస్థలు కేవలం 'స్టాంపులు వేసే యంత్రాలు'గా మారుతాయో, అక్కడ అన్యాయమే న్యాయంగా చలామణి అవుతుంది. బాధితుడైన సామాన్య పౌరుడు గాలి కాలుష్యం వల్లో, కలుషిత నీటి వల్లో జబ్బు పడితే అది 'దురదృష్టం' అని సరిపెట్టుకోవాలే తప్ప, ఆ వ్యవస్థను ప్రశ్నించలేని స్థితి నెలకొంది. మనిషి చేసే చట్టాలు బలవంతుడికి అనుకూలంగా మారవచ్చు. కానీ ప్రకృతి చేసే చట్టం ఎప్పుడూ నిష్పక్షపాతంగానే ఉంటుంది. మనం ప్రకృతిపై చేస్తున్న ఈ 'చట్టబద్ధ దాడి'కి ప్రతిఫలంగా ప్రకృతి ఇచ్చే తీర్పే.. గ్లోబల్ వార్మింగ్, అకాల వర్షాలు, ప్రాణాంతక వైరస్లు. న్యాయం చట్టాల్లో మాత్రమే ఉంటే సరిపోదు, అది ప్రకృతి మనుగడలో కూడా ఉండాలి. ప్రకృతి సహజ వనరులైన గుట్టలను, చెరువులను నీటిని,గాలిని కాపాడుకోవడం అంటే మనల్ని మనం కాపాడుకోవడమే. అన్యాయమైన ఈ 'విధ్వంసక అభివృద్ధి'ని ప్రశ్నించకపోతే, రేపటి తరం శ్వాసించే గాలి కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితి వస్తుంది.



## మాదిగ సమాజ అభ్యున్నతికి విద్యే ప్రధాన ఆయుధం దుమాల గంగారాం మాదిగ



కొడిమ్యాల, జన సైన్యం న్యూస్.
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సంద్రాలపల్లి గ్రామంలో గోటు విలేజ్ ఆధ్వర్యంలో మాదిగ ప్రజల సమావేశం నిర్వహించారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కొడిమ్యాల మండల అధ్యక్షుడు బండారి నరేష్ మాదిగ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం మాదిగ మాట్లాడుతూ, మాదిగ సమాజ అభ్యున్నతికి విద్యే ప్రధాన ఆయుధమని అన్నారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులతో పాటు వివిధ కారణాల వల్ల చదువులకు దూరమైన వారిని కూడా తిరిగి విద్యాభ్యాసం కొనసాగించేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. అలాగే, జూలై 7న జరగనున్న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు బోనగిరి కిషన్ మాదిగ, కొడిమ్యాల మండల అధికార ప్రతినిధి బొక్కెం శ్రీనివాస్ మాదిగ, బెక్కం బాబు, ఆలియాలు సురేష్, మాల్యాల పవన్, తైదల రామ్, బెక్కం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహనలో పరీక్షల గుట్టు రట్టు తేల్చేది ఎప్పుడు ?

**జనసైన్యం సిటి**
శాతవాహన యూనివర్సిటీ ఆవరణలో చుక్క శ్రీనివాస్ మాట్లాడుతూ...శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఏప్రిల్ నెలలో జరిగిన డిగ్రీ రెండవ , నాలుగవ , ఆరు వ సెమిస్టర్ ల్లో డిగ్రీ కళాశాలలో జరిగే పరీక్షలలో యూనివర్సిటీలోని కొంతమంది అధికారులు ప్రైవేట్ కళాశాలల్లో పనిచేసే సిబ్బంది యజమాన్యాలతో కలిసి ఒక కొత్త సంస్కృతికి తెర లేపడం జరిగింది ప్రధానంగా కరీంనగర్ పట్టణ కేంద్రంలో ప్రధానంగా ఒక ప్రైవేట్ డిగ్రీ కళాశాలో పరీక్షలు జరుగుతున్నప్పుడు పరీక్ష కేంద్రంలో పరీక్ష రాసే విద్యార్థి హాజరు ఉంటుంది కానీ అక్కడ విద్యార్థి ఉండడు వేరే దగ్గర అదే విద్యార్థి పరీక్ష రాసి పేపర్ మళ్లీ ఇందులో కలుపుతారు ఎగ్జామ్ హాల్లో ఉండే ఇన్విజిలేటర్లు కూడా మౌనంగా ఉంటున్నారు ఇవన్నీ కూడా యూనివర్సిటీలోని కొంతమంది కను సన్నులల్లో జరుగుతుంది కానీ వారి మధ్య పైసల పంపకం వల్ల వచ్చిన తగాదాలతో ఈ విషయం కాస్త బయటకు పొక్కింది బయట ప్రపంచానికి తెలిసింది ఈ విషయం పట్ల యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని అడిగితే ఈ విషయం మా దృష్టికి రాలేదు ఏదైనా ఆరోపణలు జరిగితే దాని మీద ఒక కమిటీ వేసి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని చెప్పారు .పరీక్షలు రాసిన నెల రోజుల తర్వాత పంపకాలలో తేడా వచ్చి పరీక్షల భాగోతం బయటపడింది యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి కమిటీ వేసి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని చెప్పి నెల రోజులు కావస్తుంది పరీక్షలు రాసి నెల యూనివర్సిటీ అధికారులు విచారణ చేస్తామని చెప్పి నెల దగ్గర దగ్గర మూడు నెలల సమయం లో అసలు యూనివర్సిటీ పరీక్షల్లో విభాగంలో ఏమి జరుగుతుంది ? యూనివర్సిటీని ఒక్క ఇద్దరు ముగ్గురు వ్యక్తులు చేయబట్టి యూనివర్సిటీ పాలన గాడి తప్పిందని చాలామంది రకరకాలుగా కోడై కూస్తున్నారు. యూనివర్సిటీ అధికారులకు అంతా తెలిసిన కూడా కావాలని ఆ ప్రైవేట్ కళాశాల ను కాపాడుతున్నారు .ఒక్క కళాశాలలోనే ఇలా జరిగిందా ఇంకా బయటపడని ప్రవేట్ కళాశాలలు ఉన్నాయా ? ఒకటి రెండు కళాశాలలు తప్పితే మిగతా అన్ని కళాశాలలు కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నట్టు పరీక్షలు రాసిన చాలామంది విద్యార్థులు గుసగుసలాడుతున్నారు .విద్యార్థుల తల్లిదండ్రులు మా పిల్లలు బాగా చదివి పరీక్షలు రాసి పాస్ అవుతుంటే
కొంతమంది యూనివర్సిటీ అధికారులు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో అందులో పని చేసే సిబ్బందితో కుమ్మక్కై విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నారని ఆందోళన పడుతున్నారు .పరీక్షల కోసం కష్టపడి చదివిన వారు , ఒకచోట సెంటర్ ఉంటే మరోచోట పరీక్ష రాసి పాస్ అయ్యేవారు అందరూ ఒకటే అవుతున్నారని చదివిన వారికి చదవని వారికి ఇలాంటి చర్యల వల్ల తేడా లేకుండా పోతుందని కష్టపడి చదివి పరీక్షలు రాసిన విద్యార్థులు కూడా మేము కష్టపడి చదివి రాసిన దానికి ఫలితం లేకుండా పోతుంది విద్యార్థులు వాపోతున్నారు .యూనివర్సిటీ అధికారులు ఇంకా ఎన్ని రోజులు విచారణ పేరుతో ఇంకా ఎన్ని రోజులు కాలయాపన చేస్తారు .ఇప్పటికైనా యూనివర్సిటీ



అధికారులు ఇలాంటి ఒకచోట పరీక్ష కేంద్రం మరొకచోట పరీక్ష రాయడం చేసిన కళాశాల గుర్తించి ఆ కళాశాలకు యూనివర్సిటీ గుర్తింపు రద్దుచేసి మరి ఏ కళాశాలలో కూడా ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ కళాశాల పైన చర్యలు తీసుకొని ఆ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు.

## ఎమ్మెల్సీ పోటీ చేసిన అభ్యర్థులారా ఏది మీ పోరాటం



**జనసైన్యం సిటి**
గత సంవత్సరం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి బహుజన సమాజ్ పార్టీని పోటీ చేసిన అభ్యర్థులు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కోసం ఉద్యమం కళాశాలల ఉనికిని కాపాడుతామని ప్రకటించి పోటీ చేసి వారి మద్దతు కూడా కొట్టుకున్న ఎమ్మెల్సీ అభ్యర్థులారా ఇప్పటివరకు దీనికొరకు మీ పోరాటం మీ ఉద్యమం చేపడుతలేరని బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్ ప్రశ్నించారు శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం పదివేల కోట్ల బకాయిలు విడుదల చేయలేదు అలాగే జీవో ఎంఎస్ 8 మరియు 9 ని విడుదల చేసి విద్యార్థుల కౌన్సిలింగ్లో గందరగోళం ఏర్పడింది కాంగ్రెస్ అభ్యర్థి ప్రతి మూడు నెలలకు ఒకసారి రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయించి అన్ని కళాశాలలను ఆదుకుంటామని దాని కొరకు ముఖ్యమంత్రి గారి వద్దకు వెళ్లి సమస్యలు దృష్టికి తీసుకు వెళ్తామని పరిష్కరిస్తామని నిధులు విడుదల చేపిస్తామని పలు సందర్భాలలోబహిరంగ ప్రకటన చేశారు అప్పుడు ఉమ్మడి కరీంనగర్ ఉమ్మడి ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాలోని డిగ్రీ జూనియర్ ఇంజనీరింగ్ వివిధ కళాశాలలోని అధ్యాపకులు అందరూ సంపూర్ణ సహకారం అందించారు అలాంటి అధ్యాపక వర్గానికి జీతాలు చెల్లించే పరిస్థితిలో కళాశాల యజమాన్యాలు ఉండగా ఇప్పటివరకు ఈ సమస్యపై మీరు ఒక్కసారైనా స్పందించలేదు కేవలం ఎన్నికల కోసం మాత్రమే వాగ్దానాలు చేశారు వారు మీ వెంట ఉండి ప్రచారం నిర్వహించారు అలాంటి వారిని మీరు విస్మరించారు మీరు ఇప్పటికైనా ఈ ఉద్యమం కోసం ముఖ్యమంత్రి గారి దగ్గరికి కళాశాల యజమాన్యాలను తీసుకవెళ్లి నిధులు విడుదల జీవో నెంబర్ 8 మరియు తొమ్మిదిని రద్దు చేసేందుకు ప్రయత్నించాలని బీసీ సంఘాల పక్షాన బహిరంగంగా కోరుతున్నాం అలాగే మరో అభ్యర్థి విద్యా వ్యవస్థ నుండి వచ్చిన అభ్యర్థి బహుజన సమాజ్ పార్టీ నుండి పోటీ చేశారు మీరు కూడా నిరుద్యోగుల మద్దతు కళాశాల యాజమాన్యాల మద్దతు ఉండగా వారు కూడా ఇప్పటివరకు కూడా రియంబర్స్మెంట్ నిధుల విడుదల లాంటి పై ఎలాంటి ఉద్యమాలు నిర్వహించలేదు ఆందోళన చేయలేదు ప్రభుత్వాన్ని అడగలేదు అనేకమంది ఉపాధ్యాయులు మీ వెంట ఉన్న వారికి జీతభత్యాలు కళాశాల యజమాన్యాలు చెల్లించే పరిస్థితి లేనప్పుడు ప్రభుత్వాన్ని మీరు ఎందుకు ప్రశ్నించలేదు వారి కోసం మీరు ఎందుకు పోరాటం చేయలేదు వెంటనే ఈ సమస్యపై కళాశాల యాజమాన్యాలకు ఉపాధ్యాయ వర్గాలకు ఆసరాగా ఉండే ఈ యొక్క ఫీజుల బకాయిలపై వెంటనే ఉద్యమించాలని వారి వెంట ఉండాలని నిధులు విడుదల ఎంతవరకు పోరాటం చేయాలని బీసీ సంఘాల పక్షాన తమరికి విజ్ఞప్తి చేస్తున్నాం.

## డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు సమాజమంతా కృషి చేయాలి



**జనసైన్యం సిటి**
అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డీవైఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ బస్టాండ్ ఆవరణలో విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌కు వచ్చిన ప్రయాణికులు, విద్యార్థులు, యువత, ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. నరేష్ పటేల్ మాట్లాడుతూ, నేడు దేశంలో డ్రగ్స్ వినియోగం ఆందోళనకర స్థాయికి చేరుకుందని అన్నారు. యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ మాఫియా తమ కార్యకలాపాలను విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు వారి భవిష్యత్తు కూడా నాశనం అవుతోందని అన్నారు. కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్య, యువతకు తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం కూడా కొంతమంది యువత చెడు అలవాట్ల వైపు మళ్లడానికి కారణమవుతోందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాలను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు.
అదేవిధంగా పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, కోచింగ్ సెంటర్ల పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయాలు జరుగకుండా పోలీసు, ఎక్సైజ్ శాఖలు నిరంతరం నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. సినిమాలు, సోషల్ మీడియా వేదికల ద్వారా మాదక ద్రవ్యాలను గ్లామరైజ్ చేసే ధోరణిని అరికట్టాలని, యువతలో శాస్త్రీయ దృక్పథం, సామాజిక బాధ్యత పెంపొందించే కార్యక్రమాలను ప్రభుత్వాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, మాదక ద్రవ్యాల సరఫరా చేస్తున్న ముఠాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో డీ–అడిక్షన్ (వ్యసన విముక్తి) కేంద్రాలను ఏర్పాటు చేసి డ్రగ్స్ బారిన పడిన యువతకు ఉచిత వైద్య, కౌన్సెలింగ్ సేవలు అందించాలని కోరారు. విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడలు, సామాజిక కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం డీవైఎఫ్ఐ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అవసరమైతే ఉద్యమాలు కూడా చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివ కుమార్,కృష్ణా,నాయకులు. దినేష్. కౌశిక్, ప్రసాద్. నాగరాజు, మురళి, చిన్ను, జీవన్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి




**జనసైన్యం సిటి**
అక్కన్నపేట మండలం నందారం గ్రామంలో భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (Special Intensive Revision - SIR) కార్యక్రమాన్ని శుక్రవారం విస్తృతంగా నిర్వహించారు. బూత్ స్థాయి అధికారి (B L O) బానోతు రమ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్యుమరేషన్ ప్రక్రియ చేపట్టి గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని సందర్శిస్తూ ఓటర్ల వివరాలను సేకరించారు. అలాగే ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, వాటిని సక్రమంగా నింపి నిర్ణీత గడువులోపు సమర్పించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడి పేరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో నమోదు కావాలని అన్నారు. కొత్తగా ఓటు హక్కు పొందే యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి పేర్లు తొలగించేందుకు కూడా ప్రజలు సహకరించాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు, చిరునామా, వయస్సు లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే ఈ ప్రత్యేక సవరణ సమయంలో సరిదిద్దుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి కుటుంబం ఎన్నికల సిబ్బందికి పూర్తి సహకారం అందించి అవసరమైన పత్రాలను సమర్పించాలని కోరారు. స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితా తయారీలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బానోతు భాస్కర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు వంగపల్లి రాజు, లింగాల రాజు, గ్రామస్తులు బసిరెడ్డి సంజీవరెడ్డి, రాకేష్ రెడ్డి, పెరుక శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఇంటింటి ప్రచారంలో భాగస్వాములయ్యారు. గ్రామ ప్రజలు సైతం ఉత్సాహంగా స్పందిస్తూ ఎన్యుమరేషన్ ప్రక్రియకు సహకరించి, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇల్లంతకుంట అన్నదాత కష్టాలు.



**జనసైన్యం సిటి**
ఆకాశం కోపిస్తే నేల మౌనమవుతుంది... నేల మౌనమైతే రైతు గుండె భారమవుతుంది. రైతు గుండె భారమైతే దేశ భవిష్యత్తే అంధకారమవుతుంది. కేవలం వాతావరణ మార్పు కాదు... అన్నదాత ఆశలతో చేసే కాలపు వికృత ఆట.
ఈ సంవత్సరం .. వాన చినుకు కోసం అన్నదాత తపనపడుతున్నడు. కనిపించని దేవుడికి కోటొక్క మొక్కులు మొక్కుతూ... చినుకు జాడ కోసం... ఆశగా ఆకాశం వైపు చూస్తు. ఇల్లంతకుంట గ్రామనికి చెందిన ఉపాధి హామీ కూలీలు ఉపాధి హామీ పనులు పూర్తి చేసి అనంతరం వరుణుడు కరుణించాలంటూ మహిళలు బతుకమ్మ ఆటలు ఆడుతూ ఆ దేవుణ్ణి వేడుకున్నారు మాకు ఇప్పటికైనా వర్షాలు కురిసి చెరువులు కుంటలు నిండి రైతులను ఆదుకోవాలని ఉపాధి హామీ కూలీలు వరుణ దేవున్నీ వేడుకున్నారు.




మల్లేశంకు జన్మదిన శుభాకాంక్షలు



రాజుకు జన్మదిన శుభాకాంక్షలు



# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా రిసార్ట్లు




కరీంనగర్ లో రోజు రోజుకు రిసార్ట్స్ కల్చర్ పెరిగిపోతోంది. వీటిని అద్దెకు తీసుకుని విందులు వినోదాలు నిర్వహించుకునే సంస్కృతి కూడా సాధారణం అయింది. కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు నిర్వహించుకోవడం కంటే ఎక్కువగా బ్యాచిలర్స్ పార్టీలకు ఇవి అడ్డాలుగా మారిపోయాయి. బర్త్ డే సెలబ్రేషన్స్ అయినా నలుగురు కలిసి నిర్వహించుకునే అకేషన్స్ అయినా రిసార్ట్స్ కేంద్రంగానే సాగుతున్నాయి.

మద్యం విందులు... మందుబాబుల చిందులు... సౌండ్స్ సిస్టమ్స్ తో ఉర్రూతలూగిపోతున్నాయి చాలా రిసార్ట్స్. వీటిని బుక్ చేసుకుంటున్న వారు ఎవరూ..? వారికి అద్దెకు ఇవ్వవచ్చా లేదా అన్న విషయాన్ని విస్మరిస్తున్న నిర్వాహకులు ఆదాయమే లక్ష్యంగా నడుచుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో మైనర్లకు కూడా రిసార్ట్స్ అద్దెకు ఇస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. గతంలో కరీంనగర్ శివార్లలోని రిసార్ట్స్ లో బర్త్ డే పార్టీ జరుపుకున్న తరువాత బైక్ పై వెళ్లిన వారు ప్రమాదాలకు గుర్రై చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. తాజాగా ఓ రిసార్ట్స్ లో పెద్దపల్లి జిల్లా పాలితంకు చెందిన అఖిల్ (21) స్విమ్మింగ్ పూల్ లో పడి చనిపోయాడు. అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనపై అనుమానస్పద స్థితిలో మరణించాడని అఖిల్ కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. అయితే రిసార్ట్స్ లోని సీసీ ఫుటేజీలను సేకరించిన పోలీసులు మరణానికి అసలు కారణాలు ఏంటీ అన్న కోణంలో ఆరా తీస్తున్నారు.

ముద్దు నిద్రలో ఎక్సైజ్ శాఖ అధికారులు

ఎక్సైజ్ నిభందనల ప్రకారం రిసార్ట్స్ లో కానీ ఇతర ప్రాంతాల్లో కానీ మద్యం పార్టీ చేసుకోవాలంటే ముందస్తు అనుమతులు తీసుకోవల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించి ఛాలన్ ద్వారా డబ్బులు చెల్లించిన తరువాత పర్మిషన్ ఇస్తుంటారు ఎక్సైజ్ అధికారులు. అయితే కరీంనగర్ శివార్లలోని రిసార్ట్స్ లో మాత్రం అనుమతులు తీసుకునే విధానమే అమలు కావడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు రిసార్ట్స్ లలో జరుగుతున్న తీరు గురించి తెలుసుకున్న పోలీసులు గతంలో నోటీసులు కూడా ఇచ్చారు. అయినప్పటికీ రిసార్ట్స్ నిర్వాహకులు మాత్రం ఇష్టాను సారంగా నడుచుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అద్దెకు తీసుకుంటున్న వారి ఐడీ ప్రూఫ్స్ కూడా తీసుకోవడం లేదని తెలుస్తోంది. కరీంనగర్ పీఎంజే నగల షాపులో దోపిడీ తరువాత ప్రైవేట్ లాడ్జ్ ల్లో సోదాలు చేసి నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇదే విధానాన్ని రిసార్ట్స్ విషయంలోనూ అమలు చేయాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.




## కాంగ్రెస్ హయాంలో కూడా రెవెన్యూ వ్యవస్థ మారదా...?



**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో కూడా రెవెన్యూ వ్యవస్థ మారదా.? అని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం ప్రజామిత్ర జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మే నెలలో ఏసీబీ ట్రాప్ లో అరెస్టు అయిన శామీర్ పేట తాసిల్దార్ తన బంధువుల నివాసాలపై ఏసీబీ అధికారులు తనిఖీలు చేయగా బయటపడ్డ భూములు బంగారం యొక్క విలువ దాదాపు 50 కోట్లు అని నిర్ధారించడం జరిగిందన్నారు. గత కొంత కాలం నుండి రెవిన్యూ అధికారులపై ఏసీబీ అధికారులు చేసిన తనిఖీలలో కొందరి అధికారుల యొక్క అక్రమ ఆదాయానికి మించిన ఆస్తులు 100 కోట్ల కు పైగా బహిర్గతం అయింది అన్నారు. రెవెన్యూ డిపార్ట్మెంట్ లో ఈ అవినీతి పెరగడానికి కారణాలు 1) మాన్యువల్ నుండి డిజిటల్ కు మారడం, 2020 లో వచ్చిన ఆర్ ఓ ఆర్ యాక్ట్ ధరణి వలన లక్షల ఎకరాల వ్యవసాయ,నివాస భూమి లో కొత్త సమస్యలు ఉత్పన్నం అయినాయన్నారు. వాటిని సరి చేయించుకునే రెవెన్యూ ప్రొసీజర్ లో ఒక కాంప్లికేటెడ్ ఆన్ లైన్ సిస్టం మూలంగా అవినీతి పెరిగిపోయింది అన్నారు. ఒక తాసిల్దార్ ఇచ్చే రిపోర్టును ఆర్డిఓ, అడిషనల్ కలెక్టర్, తర్వాత జిల్లా కలెక్టర్ పరిశీలన చేసిన తర్వాతనే ఆ సమస్యకు పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రతి సమస్య పరిష్కారానికి కనీసం రెండు మూడు సంవత్సరాలు కాలం గడిసిపోతుందన్నారు. రైతుల భూముల విలువను బట్టి అవినీతి స్థాయి పెరిగిపోయిందన్నారు. ఈ రెవెన్యూ డిపార్ట్మెంట్ లో జరుగుతున్న పరిమాణాలను జిల్లా కలెక్టర్లు గమనించి దాని నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గ పరిధిలో 4,5 గురు తాసిల్దారులు నియమకమై ఉంటారు. అక్కడ జరుగుతున్న వ్యవస్థను ఎమ్మెల్యే పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రెవిన్యూ డిపార్ట్ మెంట్ లో జరుగుతున్న అవినీతి, అలసత్వం పై రెవిన్యూ మంత్రి తగు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఈ విషయంపై ఆలోచించి పరిష్కారం చూపించాల్సిన అవసరం ఉందన్నారు. లేనియెడల ప్రజలు అసహనానికి గురవుతారని తెలిపారు. ఈ విషయం ప్రభుత్వంలో ఉన్న పెద్దలతో చర్చించడం జరిగింది, వారు కూడా రెవెన్యూ వ్యవస్థ పై అసహనం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. కనుక ప్రభుత్వం వెంటనే రెవెన్యూ భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. మీడియా సమావేశంలో కొంపెల్లి రవీందర్, గోనె రవి లు పాల్గొన్నారు.

## బీజేపీని ఓడించకపోతే బహుజనులు శాశ్వత బానిసలుగా మారే ప్రమాదం ఉంది



**జనసైన్యం సిటి**

నిజామాబాద్: రానున్న ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలక ఎన్నికలని, ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించడంలో ప్రజలు విఫలమైతే బహుజనులు శాశ్వత బానిసత్వంలోకి నెట్టబడే ప్రమాదం ఉందని బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ జోన్ ఇన్‌చార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు.

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించిన బహుజన చక్రవర్తి ఛత్రపతి సాహూ మహారాజ్ 152వ జయంతి సభ కి మరియు సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సాహూ మహారాజ్ చిత్రపటం తో పాటు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ, ఛత్రపతి సాహూ మహారాజ్ 1902లో కొల్హాపూర్ సంస్థానంలో బ్రాహ్మణేతరులకు విద్య, ఉద్యోగాల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసి భారతదేశంలో సామాజిక న్యాయానికి పునాది వేసిన మహనీయుడని కొనియాడారు.స్వాతంత్ర్యానికి ముందే సాహూ మహారాజ్ రిజర్వేషన్లను అమలు చేస్తే, స్వాతంత్ర్యం అనంతరం రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటికీ వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగబద్ధ హక్కులు పూర్తిగా అందకుండా కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు దశాబ్దాల పాటు నిర్లక్ష్యం చేశాయని ఆయన విమర్శించారు.

**రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు బిజెపి కుట్ర**

ఆధునిక భారత రాజ్యాంగం ను రద్దు చేసేందుకు బిజెపి కుట్ర చేస్తోందని అందుకు నిదర్శనం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు గతం లో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు అని గుర్తు చేశారు. ఆయనే కాదు బిజెపి కేంద్ర నాయకత్వం గత పార్లమెంట్ ఎన్నికల్లో నాలుగు వందల ఎంపిలు ఇవ్వండి రాజ్యాంగం ను రద్దు చేస్తామని బహిరంగంగా బరితెగింపు మాటలు మాట్లాడితే మన సమాజం నుండి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం దేశంలో రాజ్యాంగ విలువలపై దాడి జరుగుతోందని, బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థలు, జాతీయ పతాకం వంటి రాజ్యాంగబద్ధ చిహ్నాలకూ ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని ప్రతిష్ఠించాలని సంఘ్ పరివార్ భావజాలం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

దేశాన్ని కులాలు, మతాల పేరుతో విభజించే రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చిన ఆయన, భారత్ అనేది అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు కలిసి నిర్మించిన దేశమని చెప్పారు. హిందూ, ముస్లిం, సిక్కు, క్రైస్తవులు సహా అందరూ సమాన హక్కులతో జీవించే భారతదేశాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు.

**ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణపై విమర్శలు**

ప్రభుత్వ రంగ సంస్థలను వరుసగా ప్రైవేటీకరణ చేస్తూ దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి అప్పగిస్తున్నారని నిషాని రామచంద్రం విమర్శించారు. విమానయాన, రైల్వే, పోర్టులు, విద్యుత్, గనులు, అడవులు తదితర వ్యూహాత్మక రంగాలను ప్రైవేటీకరణ చేయడం దేశ ఆర్థిక స్వావలంబనకు ప్రమాదకరమని పేర్కొన్నారు.

**బీసీ రిజర్వేషన్లకు బిజెపి కాంగ్రెస్ లు వ్యతిరేకం**

బీసీ రిజర్వేషన్లకు బిజెపి కాంగ్రెస్ లు వ్యతిరేకం అని నిషాని రామచంద్రం అన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రిజర్వేషన్లు అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, భారత రాజ్యాంగం లో ఆర్టికల్ 340 ద్వారా బిసి లకు రిజర్వేషన్లు కల్పించాలని బాబాసాహేబ్ అంబేద్కర్ పొందుపరిస్తే తత్ఫలితంగా ఏర్పడ్డ మండల్ కమిషన్ సిఫార్సుల అమలు కోసం బీఎస్పీ పోరాడిందని అన్నారు. అదే సమయంలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దేశంలో కాంగ్రెస్ బిజెపి కమ్యూనిస్టు పార్టీలతో సహా ఆందోళనలు చేశాయి అన్నారు . రాజ్యాంగం అమలైన 43 ఏండ్ల పాటు బిసి లకు ఏ రంగంలో కూడ రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ బిజెపి లు కుట్ర చేశాయన్నారు . ప్రజలు ఆ పార్టీ ల కుట్రలను గుర్తుంచుకోవాలని సూచించారు.

**సాహూ మహారాజ్ ఆలోచనా విధానం ఆశయాలే భారత రాజ్యాంగానికి స్ఫూర్తి**

సాహూ మహారాజ్ తన పాలనలో అమలు చేసిన సామాజిక న్యాయ విధానాలే నేటి భారత రాజ్యాంగానికి స్ఫూర్తిగా నిలిచాయని నిషాని రామచంద్రం పేర్కొన్నారు. అనగారిన కులాల రాజకీయ ఆకాంక్షలకు అంకురార్పణ చేసిన గొప్ప బహుజన చక్రవర్తి సాహూ మహారాజ్ అని కొనియాడారు. బహుజనుల రాజకీయ సాధికారత కోసం మాన్యశ్రీ కాన్షీరామ్ బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించారని, ఆ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ఆయన మార్గదర్శనం లో బెహన్‌జీ మాయావతి దేశవ్యాప్తంగా మనువాద పాలకులకు వ్యతిరేకంగా మహనీయుల ఆశయ సాధనే లక్ష్యంగా సామాజిక పరివర్తనోద్యమానికి నాయకత్వం వహిస్తు బెహన్ జీ కుమారి మాయావతి గారు రాజకీయ పోరాటం చేస్తున్నారని అన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించడం, సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయడం, బహుజన రాజ్యాధికారాన్ని సాధించడమే ఛత్రపతి సాహూ మహారాజ్‌కు అందించే నిజమైన నివాళి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభ , సమీక్షా లో జోన్ ఇంచార్జ్ లు కల్లెపెల్లి రాజేందర్ గైని గంగాధర్, పార్లమెంట్ ఇంచార్జ్ గండికోట రాజన్న జిల్లా అధ్యక్షులు సింగాడి పాండు జగిత్యాల జిల్లా అధ్యక్షులు బెల్లంపల్లి సంపత్ , ఏడు అసెంబ్లీ ల నాయకులు ప్రజలు పాల్గొన్నారు .



## జీవన్ కు జన్మదిన శుభాకాంక్షలు

# ఓ మనిషి నీసంతృప్తియే నీసంతోషం

మనిషికి కోరికలు అపరిమితం
కోరికలు పోటీ పడతాయి
ఓ మనిషి కోరికల వెంట
పరుగుతీయకు
ఇతరులతో పోల్చుకోకు
కోరికలు తీరక పోతే
కుమిలిపోకు కుంగి పోకు
పక్కవారితో పోల్చుకుని
పోటీ పడకు మానసిక
ప్రశాంతతను దూరం చేసుకోకు
ఆశల వెనుక పరుగులు ఆపేయ్
ఆస్తులు అంతస్తులు పెరిగితే
ఆనందం రాదు
డబ్బు హోదా సంతోషాన్ని ఇవ్వవు
ఎంత సంపాదించిన నీ వెంట
రాదు సంపద కూడబెడితే
సంతోషం నిలవదు
ఉన్నదాంట్లో తృప్తిగా ఉంటే
నీకంటే రాజు ఈలోకంలో
ఎవ్వరు ఉండరు
కోరికలను తగ్గించుకో
మనో నియంత్రణతో
వచ్చిన దాంట్లో
ఆనందాన్ని వెతుక్కో
సంతృప్తి అనేది ఒక పెద్ద వరం
అదినీజీవితానికి అసలైన బలం
ఆశల అలజడినిపక్కన పెట్టు
నీగత జీవితంలోకి తొంగి చూడు
నీదగ్గర ఉన్న దాంట్లో సంతోషాన్ని
వెతుక్కో లేని వాటి కోసం ఆరాటం
వద్దు ఆనందం కోసం ఆర్భాటాలు
వద్దు ఆత్మానందమే హద్దు కావాలి
సంతృప్తి అనే అమృతాన్ని
మనసార ఆస్వాదించు
బాహ్య ప్రపంచంలో దొరికే
గుర్తింపు తాత్కాలికమే
నీఆత్మకు సంతృప్తిని ఇచ్చే
ఆనందమే శాశ్వతమైనది
నీ సంతృప్తియే నీఅసలైన సంతోషం
నీ ధైర్యమే నీబలం
పసిపిల్లల నవ్వుల్లో
ఉంది సంతోషం
ప్రకృతిని చూసే చూపుల్లో
ఉంది ఆనందం
చిన్న చిన్న పనులు
చేయడంలోనే ఉంది సంతృప్తి
సాధించిన సక్సెస్
సంతోశాన్ని ఇతరులతో
పంచుకోవడంలోనే ఉంది ఆనందం
ఎండమావుల కోసం వెతకద్దు
నీనీడలోనే నువ్వు విశ్రాంతి తీసుకో
మనుషుల మనుసులు
గెలవడం నేర్చుకో
మమతల తోటలో
సంతోషాన్ని పండించుకో
రేపటి గురించి ఆందోళన
పక్కన పెట్టు
ప్రస్తుత కాలంలో మనసారా
జీవించడం నేర్చుకో
భవిష్యత్తును ఊహించకు
గతాన్ని తవ్వకు దుఃఖంలో
కూరుకు పోకు
నీ ఆత్మకు నచ్చినట్లుగా
నువ్వు ఉండు
నీమనసుకు నచ్చిన
పనులు చేయు
ఇతరుల ఒత్తిడికి గురికాకు
నీసంతృప్తిలోనే అసలైన
విజయాన్ని చూడు
చిరునవ్వుతో ప్రతిరోజు గడిపేయ్
నీసంతోషాన్ని నువ్వే గెలుచుకో!
సంతోషం అంటే సంతృప్తి పనులు
ఆలోచనలు అనుకున్నది
అనుకున్నట్లుగా చేయగలిగే
స్వేచ్ఛా వీటి ద్వారా లభించే
తృప్తిని మించిన సంతోషం లేదు
చిరునవ్వుతో ప్రతి రోజు గడిపేయ్
నీసంతోషానికి నీవే కర్త ఖర్మ క్రియా
అనేది తెలుసుకో జాగ్రత్తగా మసులుకో
ఓమనిషి మానవత్వంతో
మసులుకో మంచిని పెంచి
కరుణ సహనం సౌహార్ధత
సంతోషాల పూతోటలో
హాయిగా ఆనందంగా సాగిపో



నేదునూరి కనకయ్య

# మంత్రి శ్రీధర్ బాబుపై నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకోం

జనసైన్యం సిటీ



రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై, రాష్ట్ర ప్రభుత్వంపై అనవసరపు ఆరోపణలు చేస్తున్నారని మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్ మండిపడ్డారు. గురువారం నగరంలోని కెమిస్ట్ భవన్ లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, ఆర్ జిపిఎస్ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పుల అంజన్ ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అకారపు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్, ఎన్.ఎస్.యు ఐ రాష్ట్ర నాయకులు పోతారం సురేందర్ తదితరులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ..

ఫ్యూచర్ సిటీలో అవకతవకలు జరిగాయని, మంత్రి శ్రీధర్ బాబు అవినీతికి పాల్పడుతున్నారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. శ్రీధర్ బాబు తప్పై చేసిన ఆరోపణలపై మీ వద్ద సాక్ష్యాలు ఉంటే బహిరంగపరచాలి. అవినీతిని రుజువు చేసినట్లయితే రాజకీయాల నుండి శాశ్వతంగా వైదొలుగుతానని, నిరూపించినట్లయితే జీవన్ రెడ్డి గారు రాజకీయాల నుండి తప్పుకుంటారా ఆరెపల్లి మోహన్ సవాల్ విసిరినారు. ధైర్యం ఉంటే 2016 నుండి మంథని ప్రాంతంలో ఇసుక దందా ఎవరు ప్రారంభించారో రుజువు చేయాలని అన్నారు, ఇసుక మాఫియాను విచ్చలవిడిగా కొనసాగించింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని మండిపడ్డారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూడు ఎకరాల భూమి ఏమైందని, దళితులకు ఇందిరాగాంధీ హయాంలో ఇచ్చిన భూములను తీసుకొని స్మశాన వాటికల్లో రైతు వేదికలు నిర్మించిన సంగతి నిజం కాదా అని నాడు కెసిఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జీవన్ రెడ్డి గారు ఇప్పుడు మంత్రి శ్రీధర్ బాబు గారి తండ్రితో పని చేశానని చెప్పుకుంటూ ఆయనను టార్గెట్ చేస్తూ మాట్లాడుతున్నారు. శ్రీధర్ బాబు గారి నిజాయితీ గురించి జిల్లా ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసు జీవన్ రెడ్డి గారు గత చరిత్ర ఒకసారి గుర్తు చేసుకోవాలి అని పేర్కొన్నారు

వామన్ రావు దంపతుల హత్య ఉదంతం మంథనిలో శాంతి భద్రతల లోపించడానికి ఎవరు బాధ్యులు జీవన్ రెడ్డి గారికి తెలియదా అని ప్రశ్నించారు.బిఆర్ఎస్ పాలనలో దళిత బంధు పథకాన్ని కేవలం హుజురాబాద్‌కు మాత్రమే ఎందుకు పరిమితం చేశారు? రాష్ట్రవ్యాప్తంగా ఎందుకు అమలు చేయలేదు? దీని గురించి బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడరు అని మండిపడ్డారు.కులాలకు, మతాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది. నాడు ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ కొనసాగుతున్నాయి. వడ్ల కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 100 శాతం న్యాయం చేసింది అని అన్నారు.

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలు తమ ఉనికి కోల్పోతున్నామని, SIR పేరుతో నియోజకవర్గాల పర్యటన చేపడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై అక్కసు వెళ్లగకుతున్నారు. పుట్ట మధుకర్ అనే వ్యక్తి ఇసుక దోపిడీకి బ్రాండ్ అంబాసిడర్. నేటికీ ప్రతిపక్ష నాయకుడిగా ఇసుక కాంట్రాక్టర్లను, రోడ్డు కాంట్రాక్టర్లను బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్నారు. అలాంటి వ్యక్తికి వంట పడుతూ జీవన్ రెడ్డి మాట్లాడటం సరైన పద్ధతి కాదు.

కాళేశ్వరంలో రెండు గేట్లు కుంగిపోతే దానిని చిన్నచూపు చూస్తూ ఏం నష్టం జరుగుతుందని హేళన చేస్తూ మాట్లాడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం బీఆర్ఎస్ అవినీతికి నిదర్శనం. 10 ఏళ్లు రాష్ట్రాన్ని దోచుకొని, సొంత ఖజానాకు తరలించి, అప్పుల పాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలు అమలు కాకపోవడానికి కారణం మీరు చేసిన అప్పులే. గ్రానైట్ క్వారీలలో బ్లాక్ మెయిల్‌కు పాల్పడి వసూలు చేసింది కేటీఆర్, హరీశ్ రావు కాదా? రాబోయే రోజుల్లో శ్రీధర్ బాబు లాంటి నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం. మా కాంగ్రెస్ కార్యకర్తలు కన్నెర్ర చేస్తే మీరు తట్టుకోలేరు. ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం ఇవ్వడం ప్రజా వంచన అవుతుందా? బాధ్యతగల మంత్రిగా ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రీధర్ బాబు ఎంతో శ్రమిస్తున్నారు అని వెల్లడించారు.

# విద్యార్థుల సంక్షేమం కోసమే ఎఐఎస్ఎఫ్

జనసైన్యం సిటీ



హనుమకొండ: విద్యార్థుల హక్కులు, సంక్షేమం కోసమే అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) పనిచేస్తోందని, గుండ్ల సింగారంలో ఇండ్ల కూల్చివేతతో నిరాశ్రయులైనా విద్యార్థులకు ఎఐఎస్ఎఫ్ అండగా ఉంటుందని, కూల్చిన ఇండ్ల చోటనే పట్టాలిచ్చి, ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని ఎఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం హనుమకొండ మండలం గుండ్ల సింగారంలోని సురవరం సుధాకర్ రెడ్డి నగర్ లో ఇటీవలే కాలంలో ఇండ్ల కూల్చివేతతో నిరాశ్రయులైనా కుటుంబాల విద్యార్థులకు ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 120 మంది విద్యార్థులకు 500 నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్, విద్యావసరాల వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు తక్కలపల్లి శ్రీనివాసరావు, అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్, రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, మాజీ రాష్ట్ర నాయకులు కర్రె బిక్షపతి లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బాషబోయిన సంతోష్ అధ్యక్షతన జరిగిన సభలో తక్కలపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గుండ్ల సింగారంలో గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేదలు వేసుకొని నివసిస్తున్న 360 మంది పేదల ఇళ్ళను కూల్చి వేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వం పేదల గుడిసెలు కూల్చి వేసే ముందు సర్వే నిర్వహించాలని, అనర్హులు ఉంటే తొలగించాలని, కానీ ఏమాత్రం సమాచారం లేకుండా ఒక్కసారిగా పేదల గుడిసెలపై బుల్డోజర్ లతో దాడి చేయడం ప్రభుత్వానికి తగదని అన్నారు. రోజు రోజుకు నగరం విస్తీర్ణం పెరుగుతున్న క్రమంలో గ్రామీణ ప్రాంతాల వలస వచ్చి కూలీ, నాలీ చేసుకుని జీవించే వారు ఇండ్లలో కిరాయిలు కట్టలేని పరిస్థితిలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుండి గుడిసెలు వేసుకుని నివసిస్తున్నప్పటికీ ప్రస్తుతం ఈ ప్రభుత్వం పేదలను లక్ష్యంగా చేసుకున్నదని, పేదల జీవించే హక్కును కాలరాస్తున్నదని అన్నారు. సొంత ఇంటి కలను దూరం చేయడమే ఈ ప్రభుత్వానికి సరి కాదని అన్నారు. గుండ్ల సింగారంలో నిరాశ్రయులైనా కుటుంబాల విద్యార్థులకు ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, విద్యావసరాల వస్తువులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్, రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ నిరాశ్రయులైన విద్యార్థులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు కర్రె బిక్షపతి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల పట్ల ప్రభుత్వం తీరు సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సొంతుకు ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు వుట్కూరి ప్రణీత్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దిడ్డి పార్థసారథి, ల్యాదళ్ల శరత్, ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్, రాష్ట్ర నాయకులు అన్వర్, హరీష్, సీపీఐ హనుమకొండ మండల సహాయ కార్యదర్శి గుంటీ రాజేందర్, నాయకులు పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, కోడపాక బాబు, మామునూరి దామోదర్, పూజారి నరేందర్, కేతపాక ప్రసాద్, తాడికొండ ప్రశాంత్, మాలోత్ మంగ, నలువాల సంధ్య, బైసా మౌనిక, తాటికంటి మమత, గుంటీ రజిత, కాలనీవాసులు మరియు విద్యారులు తదితరులు పాల్గొన్నారు.